

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల


శనివారం 19, జూలై 2025 | 16 పేజీలు


# ఏసిపి మహేష్ ఆకస్మిక మృతి





2వ పేజీలో...



# నువ్వా.. నేనా

## ఆపరేషన్ హుజురాబాద్..

**అట్టడుగుతున్న బిజెపి అంతర్గత పోరు..**

**నియోజకవర్గ కన్వీనర్ పదవికి, బిజెపి పార్టీకి గౌతమ్‌రెడ్డి రాజీనమా..**

2వ పేజీలో...

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇక్కడ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ప్రశాంత వాతవారణంలో జీవించాలన్న భారత ప్రభుత్వం దృడ సంకల్పంతో దేశంలోని పలు రాష్ట్రాలలో దేశ అంతర్గత భద్రతకు 50ఏళ్లుగా ముప్పు వాటిల్లుతుందని దేశంలో విప్లవ గ్రూప్‌లు, మావోయిస్టు పార్టీలాంటి పార్టీలు ఉండకూడదన్న సంకల్పంతో రెండు సంవత్సరాల క్రితమే ఆపరేషన్ కగార్ పేరుతో దక్షణ భారతంలోని చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఓరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భద్రత బలగాలతో ఏరివేత కార్యక్రమం చేపట్టడంతో అపరేషన్ కగార్ అనుకున్న లక్ష్యాలను సాధించుకుంటూ ముందుకు వెళ్తుంది. ఈ తరుణంలోనే దేశంలోని భద్రతను దెబ్బతిస్తూ కాశ్మీర్ ప్రాంతంలోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయక భారత ప్రజలను కాల్చి చంపడంతో భారత ప్రభుత్వం ప్రపంచ దేశాలు ఉలిక్కిపడేవిధంగా రాత్రికే రాత్రే అపరేషన్ సిందూర్ చేపట్టి పక్క దేశాన్ని గడగడలాడించింది. ఈ ఆపరేషన్‌లు బాగానే ఉన్నాయి.

# నాట్లు వేయడానికి నీళ్లు ఇవ్వండి

**రైతులపై కక్ష సాధింపులు వద్దు.. కేసీఆర్‌కు పేరు వస్తుందనీ రైతులను ఆగం చేయవద్దు : మాజీ ఎంపీ వినోద్ కుమార్**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణలో రైతులు నాట్లు వేసుకోవడానికి కావాల్సి న సాగునీరును అందించేందుకు కన్నెపల్లి పంపుహౌస్‌లను వెంటనే అన్‌చేసి నీటిని ఎత్తిపోయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేసారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు... సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.



2వ పేజీలో...

## సిఎంఆర్ఎఫ్ చెక్కులతో..

# పేదలకు లబ్ధి చేకూరుతుంది..



2వ పేజీలో...

## ఎమ్మెల్యే కౌశిక్‌కు.. సిఎం రేవంత్ రెడ్డి అంటే భయమా..?.. ఒడితల ప్రణవ్

## మహిళా సమస్యల పరిష్కార

# వేదిక శుక్రవారం సభ

◆ కలెక్టర్ పమేలా సత్పతి



16వ పేజీలో...

## అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ పథకాలు

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



16వ పేజీలో...

# సిఎంఆర్ఎఫ్ చెక్కులతో.. పేదలకు లబ్ది చేకూరుతుంది..

## ఎమ్మెల్యే కౌశిక్‌కు.. సిఎం రేవంత్ రెడ్డి అంటే భయమా..?.. ఒడితల ప్రణవ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక పేద, మధ్య తరగతి కుటుంబాలలో విద్య, వైద్యం, న్యాయం ఆర్థికంగా ముడిపడి ఉన్న సమస్యగా పరిగణించిందని వైద్యం విషయంలో లక్షలాది కుటుంబాలలో కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా లేక స్థిర, చరాస్థి అమ్ముకుంటున్నారని దానికి తోడు దొరికినకాడల్ల అప్పులు చేస్తున్నారని అప్పుల ఊబిలో కూరుకుపోయిన కుటుంబాలు రోడ్డు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల, మతాలకు తావులేకుండా రాజకీయాలకు తావులేకుండా సాధ్యమైనంత మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద గడిచిన 19నెలల కాలంలో 18వేల మందికి కొట్లాది రూపాయలు సిఎంఆర్ఎఫ్ నిధుల కింద కేటాయించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికే దక్కుతుందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో జమ్మికుంట, వీణవంక మండలాల పరిధిలో గల 23లక్షల విలువ చేసే 61మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఒడితల ప్రణవ్ పంపిణీ చేసారు. జమ్మికుంట మండలం 17చెక్కులు, జమ్మికుంట పట్టణం 18చెక్కులు, వీణవంక మండలం 26 చెక్కులు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో లబ్దిదారులకు చెక్కులను అందజేసారు. ఈ సందర్బంగా ఆశేశంగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్దిదారులు, కార్యకర్తలను ఉద్దేశించి ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి ప్రోటోకాల్..

ప్రోటోకాల్ అంటూ కోర్టులకు వెళ్లి సిఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు తెచ్చుకుని తన వద్ద ఉంచుకోవడం వల్ల మూడు మాసాల కాలపరిమితి ముగిసిపోవడం వల్ల ఇచ్చిన చెక్కులు బ్యాంకులో చెల్లింపుకాక లబ్దిదారులు లబోదిబో అంటున్నారని, కౌశిక్‌రెడ్డి తీరు మార్చుకోవాలని ప్రణవ్ హితవు పలికారు. కమలాపూర్ మండలానికి చెందిన చెక్కులను తన దగ్గర ఉంచుకుని, లబ్దిదారులకు అందించకుండా దేశ విదేశాల్లో సంచరిస్తున్నారని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. చెక్కులపై డేట్లు రివాలిడేషన్ చేసి ఇవ్వడం వల్ల అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైన కౌశిక్‌రెడ్డి చెక్కులు తీసుకువచ్చి పంపిణి చేసిన, తాము తీసుకువచ్చి పంపిణీ చేసిన ఇచ్చేది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ముట్టవల్సింది ప్రజలకేనని ఒడితల ప్రణవ్ గుర్తు చేసారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్‌కార్డు, ఒక డబుల్ బెడ్‌రూం ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వని చరిత్ర అని, 18నెలల ప్రజాపాలనలో 8700 కొత్త రేషన్ కార్డులు, 12000మంది రేషన్ కార్డులలో అడిషన్ సభ్యుల పేర్లు చేరిక జరిగిందన్నారు. 10ఏండ్ల బిఆర్ఎస్ పాలనపై 18నెలల కాంగ్రెస్ పాలనపై తాను ఎక్కడికైన చర్చకు సిద్దమని, కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వరకు ఎక్కడ ఒక కేసు పెట్టలేదని, ఆయన స్వయకృథ అపరాధంతో ఆయన బెదిరింపు రాజకీయాలకు ప్రజలు విసుగెత్తి ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారే తప్ప.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గానీ, కాంగ్రెస్ పార్టీ నేతలకు గానీ ఎలాంటి సంబంధం లేదని ప్రణవ్‌బాబు కొట్టిపారేసారు.

### సిఎం రేవంత్‌రెడ్డి అంటే.. కౌశిక్‌రెడ్డికి భయమెందుకు...?

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అందిరికి సమన్యాయం చేయాలన్న తపనతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసి, నియోజకవర్గాలకు పంపుతుంటే. హుజురాబాద్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కింద ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న ఫోటో, సిఎంఆర్ఎఫ్ ప్రోసిడింగ్ నెంబర్ కనిపించకుండా చింపేసి కేవలం లబ్దిదారులకు కాలంచెల్లిన చెక్కులను మాత్రమే ఇస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటో ఉంటే కౌశిక్‌రెడ్డికి భయమెందుకని ప్రణవ్‌బాబు సూటిగా ప్రశ్నించారు. కాలంచెల్లిన చెక్కులతో పైన తేదిలు దిద్దినప్పుడు బ్యాంకుల్లో అధికారులు సిఎంఆర్ఎఫ్ ప్రోసిడింగ్ నెంబర్ అడుగుతున్నారని, దాని వల్ల లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రణవ్‌బాబు ఆవేదన వ్యక్తం చేసారు. సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రోటోకాల్ పేరుతో.. ముఖ్యమంత్రి ఫోటోలు చించివేసి ఇవ్వడం ఎమిటని ప్రణవ్ ప్రశ్నించారు. ఇప్పటికైన వచ్చిన చెక్కులను లబ్దిదారులకు సకాలంలో అందజేసి, ప్రజల మన్నలను పొందాలని ఒడితల ప్రణవ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శురాములు, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, బొంగోని వీరన్న, పుల్లూరి సదానందం, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్లపల్లి నాగరాజు, మహ్మద్ సజ్జు, పూదరి రేణుక శివకుమార్, పాతకాల అనిల్, కూతాడి రాజయ్య, శ్రీపతి నరేష్, ఎలగందు శ్రీహరి, తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏసిపి మహేష్ ఆకస్మిక మృతి



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ పోలీస్ శిక్షణ కళాశాల డిఎస్పి ఏసిపి మహేష్ శుక్రవారం ఉదయం మృతి చెందారు. గత కొన్ని ఏళ్లుగా అనారోగ్య కారణాలతో లూప్ లైన్ విధులు నిర్వర్తిస్తున్న మహేష్ ప్రస్తుతం కరీంనగర్ పిటిసిలో కొనసాగుతున్నారు. 1995 బ్యాచ్కు చెందిన మహేష్ సీఐగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో వరంగల్ జిల్లాలో పనిచేశారు. మహేష్ భార్య మాధవి కూడా ఏసీపీగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం హుజరాబాద్ ఏసిపి గా కొనసాగుతున్న మాధవి భర్త మహేష్ అనారోగ్యానికి గురవడంతో హుజురాబాద్ లోనే ఉంటూ పిటిసిలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలోని కిడ్నీలు చెడిపోవడంతో కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేయించుకొని డయాలసిస్ ద్వారా ఆరోగ్యం కుదుటపడిన మహేష్ గత కొన్ని రోజులుగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం హుజురాబాద్ లో అకస్మాత్తుగా అపస్మారక స్థితికి చేరుకోవడంతో వెంటనే హుజురాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే అప్పటికే చికిత్సకు స్పందించకపోవడంతో మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. వివిధ హోదాల్లో నిస్వార్థంగా సేవలను అందించిన మహేష్ ఆకస్మిక మృతితో 1995 బ్యాచ్ అధికారులు, తోటి సహచరులు దిగ్భ్రాంతికి గురయ్యారు. తోటి ఉద్యోగిగా, ధర్మపత్నిగ ఏసిపి మహేష్ కు అన్ని సమయాల్లో అండగా నిలిచిన భార్య మాధవి అతని మృతితో విషాదంలో మునిగిపోయింది. మృతదేహాన్ని కరీంనగర్లోని స్వగృహానికి తరలించారు. ఏసిపి మహేష్ భౌతికకాయాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సందర్శించి నివాళులర్పించారు. మాధవి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.

# నాట్లు వేయడానికి నీళ్లు ఇవ్వండి

## రైతులపై కక్ష సాధింపులు వద్దు

## కేసీఆర్‌కు పేరు వస్తుందనీ రైతులను ఆగం చేయవద్దు

## మాజీ ఎంపీ వినోద్ కుమార్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

ఉత్తర తెలంగాణలో రైతులు నాట్లు వేసుకోవడానికి కావాల్సిన సాగునీరును అందించేందుకు కన్నెపల్లి పంపుహౌస్‌లను వెంటనే అన్‌చేసి నీటిని ఎత్తిపోయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేసారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు... సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రభుత్వం చూపుతున్న కక్షసాధింపు చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఉన్న నీటి సోర్సు ను వినియోగించుకొని వాటిని రైతులకు అందిచడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమవుతుందన్నారు. కేవలం తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంచి పేరు వస్తదన్న అక్కసుతో కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడం లేదన్నారు. లక్షలాది మంది రైతులు ఊసురు పోసుకోవడం ఎంత వరకు సముచితమన్న ఆంశంపై సర్కారు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసారు. మేడిగడ్డ ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మధ్యమానేరు, దిగువమానేరు జలాశయాలు, చెరువులు వెలవెల బోతున్నాయన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ ప్రాజెక్టుల నుంచి అతి త్వరలోనే మంచినీరు సరఫరాచేయలేని దుస్థితి ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కానీ.. మేడిగడ్డ బరాజ్ వద్ద 82వేల పైచిలుకు క్యూసెక్కులు అంటే రోజుకు 7 నుంచి 8 టీఎంసీల నీరు సముద్రం పాలవుతుందన్నారు. మేడిగడ్డ బరాజ్‌తో ఎటువంటి సంబంధం లేకుండా.. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మేడిగడ్డ వద్ద ఉన్న రివర్ లెవల్‌ను పరిగణలోకి తీసుకొని చూస్తే.. అక్కడ 96 మీటర్ల మేరకు ప్రవాహం ఉందన్నారు. సాగునీటి రంగ నిపుణులు, ఇంజినీర్ల సూచనల ప్రకారం చూస్తే.. మేడిగడ్డ బరాజ్‌తో ఎటువంటి సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తి పోయడానికి కేవలం 93.5 నుంచి 94 మీటర్ల ప్రవాహం ఉంటే సరిపోతుందన్నారు. ప్రస్తుతం ఉన్న




పరిస్థితులను లోతుగా చూస్తే.. మేడిగడ్డ బ్యారేజ్ తో ఎటువంటి సంబంధం లేకుండానే కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజుకు 20వేలపై చిలుకు క్యూసెక్కుల నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉందన్నారు. దీంతో రోజుకు రెండు టీఎంపీల చొప్పున నీటి ఎత్తిపోసి.. ఎగువన ఉన్న అన్ని ప్రాజెక్టులను నింపుకోవడానికి అస్కారం ఉందన్నారు. నిజానికి కన్నెపల్లి పంపుహౌస్ నుంచి అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు ఎత్తిపోయడానికి నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ (ఎన్‌డీఏ) ఎక్కడ అభ్యంతరం తెలుపలేదని గుర్తుచేసారు. అక్కడి నుంచి ఎల్లంపల్లి మధ్యమానేరు దిగువమానేరు మల్లన్నసాగర్‌కొండపోచమ్మ రిజర్వాయర్‌తో పాటుగా ఎగువమానేరు వరకు ప్రస్తుతం నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉందన్నారు. దీంతో పాటుగా.. ఎస్సారెస్పీ పునర్జీవం ద్వారా వరదకాలువను నిండుగా నింపుకోవడంతో పాటుగా.. ఈ పరిధిలోని అన్ని చెరువులను నింపడానికి పుష్కలమైన అవకాశాలున్నాయని స్పష్టం చేసారు. ఈవిషయాన్ని పదే పదే చెపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు మాత్రం కక్ష పూరితంగానే వ్యహరిస్తుందన్నారు. కన్నెపల్లి పంపుహౌస్ నుంచినీటిని ఎత్తిపోస్తే..కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే కాంగెస్ ప్రభుత్వం ఈ దుశ్చర్యలకు పాల్పడుతుందని అగ్రహాం వ్యక్తం చేసారు. నీటిని ఎత్తిపోసే విషయంలో కాంగ్రెస్ సర్కారు ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అలాగే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చూపుతున్న వివక్ష, నిరక్ష్యం వల్ల ఇప్పుడు లక్షలాది మంది రైతుల జీవితాలు ఆగమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమయంలో నార్లు వేసుకోవడానికి ఒక్కసారి సాగునీరు అందిస్తే రైతులకు అండగా నిలిచినట్లు అవుతుందన్నారు. నార్లు వేసుకోవడానికి సాగునీరు అందించాలని రైతులు ముక్త కంఠంతో కోరుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే సాగునీటికి కోసం చాలా ప్రాంతాల్లో రైతులు ఆందోళన బాట పడుతున్నారని, ఇది ఉధృతం కాక ముందే.. ప్రభుత్వం కన్నెపల్లి పంపుహౌస్ ద్వారా నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేసారు. నిజానికి సకాలంలో సాగనీరు ఇవ్వకపోతే.. నార్లు అలస్యంగా వేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, తద్వారా పంట దిగుబడులు భారీగా తగ్గి అన్నదాతలు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని.. రేవంత్ సర్కారు కక్ష పూరిత చర్యలకు పోకుండా.. వెంటనే నీటిని ఎత్తిపోసి రైతులకు అండగా నిలువాలని డిమాండ్‌చేసారు. ఈ విలేకరుల సమావేశంలో.. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, సిద్దం వేణు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు ఏనుగు రవీందర్‌రెడ్డి, పొన్నం అనిల్, ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో డిఎస్పి మహేష్ మృతి

◆హుజురాబాద్‌లో విషాదఛాయలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా పోలీస్ శాఖలో ఇద్దరు భార్యభర్తలు ఒకేస్థాయి రేంజ్‌లో ఎసిపి, డిఎస్పిలుగా పనిచేస్తున్న జీదుల మహేష్‌బాబు, వి మాధవిలు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లు అన్యున్య ఆదార్శ దంపతులుగా రాష్టంలో పేరు తెచ్చుకున్నారు. విధి ఒక్కసారిగా ఆ కుటుంబంలో విషాదఛాయలు నింపింది. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ పోలీస్ శాఖలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పిగా ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న మహేష్‌బాబు (54) హుజురాబాద్‌లో శుక్రవారం ఒక్కసారిగా గుండెనొప్పి రావడంతో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి చికిత్స అందిస్తున్న తరుణంలో డిఎస్పి మహేష్ మృతి చెందారు. ప్రస్తుతం



హుజురాబాద్‌లో ఎసిపిగా విధులు నిర్వర్తిస్తున్న వి మాధవికి భర్త అయిన మహేష్‌బాబు హుజురాబాద్‌కు వచ్చారు. హుజురాబాద్ కేసి క్యాంపులో వారి ఇంటిలో ఉండగా ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఇరువురు దంపతులు సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో సేవలు అందిస్తున్నారు. మహేష్ ఎస్సైగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అంచలంచెలుగా డిఎస్పి వరకు పదోన్నతులు పొందారు. మంచి క్రమశిక్షణ గల ప్రజా ప్రయోజనాలకు లోబడి తన వృత్తి నిబద్ధతతను సామాజిక బాధ్యతగా గుర్తించిన మహేష్‌బాబు ఫ్రెండ్లీ పోలీస్‌గా మంచి పేరుగాంచి, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎన్నో ప్రశంసలు అందుకున్నారు. హుజురాబాద్ ఆసుపత్రిలో మృతి చెందిన డిఎస్పి మహేష్‌బాబు పార్థివదేహంపై పడి ఎసిపి మాధవి బోరున విలపించడం అక్కడ ఉన్న అందరిని కంటతడి పెట్టిచింది. మహేష్‌బాబు మృతితో కరీంనగర్ పోలీస్ శాఖలో ఒక్కసారిగా తీవ్ర దిగ్బాంతి వ్యక్తం అవుతుంది. జిల్లా పోలీస్ పోలీస్ కమీషనర్ గౌస్ అలం ఇతర పలువురు డిఎస్పిలు మహేష్ మృతికి సంతాపం తెలుపుతూ ఆయన కుటుంబానికి సానుభూతిని తెలిపారు. మాధవిని ఓదర్చడానికి ఎవరితరం కాలేకపోయింది. ఆదర్శ దంపతులుగా ప్రశంసలు అందుకున్న మాధవి, మహేష్ దంపతుల్లో మహేష్ మృతి చెందడం పోలీస్ శాఖలో విషాదాన్ని నింపింది. హుజురాబాద్ నుండి అప్పటికప్పుడే ఆయన పార్థివదేహాన్ని కరీంనగర్‌లోని ఆయన సొంత ఇంటికి తరలించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

◆బిఆర్ఎస్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయకపోవడం సిగ్గుచేటు

◆మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మండలంలోని.... గ్రామాల వారికి ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు అందచేయకపోవడం సిగ్గుచేటన్నారు. గత పది ఏళ్ల పాలనలో రాష్ట్ర ప్రజలకు నూతనంగా రేషన్ కార్డును మంజూరు చేయకపోవడంతో పేద ప్రజలు ఆర్థికంగా చాలా నష్టపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఏడాదిన్నరలో అమలు చేశామని తెలిపారు. నియోజకవర్గంలో గత పాలన 10 ఏళ్లలో సీసీ రోడ్లు, మురికి కాలువలు, రహదారులు నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన లేరని ఆరోపించారు. డిసెంబర్ 7, 2023 న రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చమని తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ నిర్మించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో నిల్వ నీడలేని వారికి నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ముంజంపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయగా నిర్మాణాలు వేగవంతంగా



కొనసాగుతున్న అని తెలిపారు. పేదోడి కలలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గత మూడు మాసాల నుండి ప్రజావాణిలో రేషన్ కార్డు కోసం ఒక్క దరఖాస్తు చేసుకున్న వారు లేరన్నారు. నూతన రేషన్ కార్డులు, అడిషన్ వంటి ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. గత పది ఏళ్ల పాలనలో భూకబ్జాలు,దోపిడీ, అరాచకాలు, ఖాళీ స్థలం కనిపిస్తే దౌర్జన్యంగా కబ్జాలు చేసి బెదిరింపులకు ప్రజలు గురయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నేటి వరకు కాంగ్రెస్ నాయకులు అవినీతికి పాల్పడిన దాఖలాలు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో పనిచేసిన ముగ్గురు ఇంజనీర్లు వందలాది కోట్ల రూపాయలను దోచుకున్నారు అంటే, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారో అన్నారు. దోచుకోవడం దాచుకోవడం బిఆర్ఎస్ పార్టీకి సాధ్యమన్నారు. గత పది ఏళ్ల పాలన పై కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై ప్రజలు ఆలోచన చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే కవ్వంపల్లి పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, కిషన్ సేల్ జిల్లా ఉపాధ్యక్షుడు ద్యా వ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ మహేశ్వర్, తాహ సిల్దార్ విజయ్ కుమార్, డిసీ ఎస్ఓ నర్సింగరావు, డిటిఎస్ సురేందర్, నయాబ్ తాసిల్దార్ సమ్మయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆ ఐ లు ప్రీతి, రాములు, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన, పరిశీలన...క్రమశిక్షణతోనే విద్యా వికాసం

ప్రిన్సిపల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ కె. రామకృష్ణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

నిపుణులైన, అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులచే అందుకునే బోధన, నేర్చుకున్న విషయాలను పరిశీలిస్తూ, క్రమం తప్పకుండా క్రమశిక్షణతో అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా వికాసం సాధ్యమవుతుందని, తద్వారా వారు!!ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కె. రామకృష్ణ అన్నారు. శుక్రవారం కళాశాల ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సందేశాన్నిచ్చారు.స్వయం ప్రతిపత్తి సాధించిన తరువాత కళాశాల జగిత్యాల జిల్లా డిగ్రీ ప్రవేశాలలో మొదటి స్థానంలో నిలిచిందని, ఇటీవలే విడుదల చేసిన ద్వితీయ సెమిస్టర్ పరీక్షలలో ఉత్తమమైనటువంటి ఫలితాలను సాధించిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఉత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలోనే కళాశాలకు ఏకరూప దుస్తులు (యూనిఫాం), బేసిక్ బ్యూటీషియన్ కోర్స్ సర్టిఫికెట్ కోర్సుని ప్రవేశపడతామన్నారు. .అంతర్గత విద్యా నాణ్యత హామీ విభాగం,ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ పక్షాన సమన్వయకురాలు డా. యన్. వాసవి నిర్వహించిన ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు జి చంద్రయ్య, అకాడమిక్ సమన్వయాధికారి జి. రామచంద్రం, స్వయం ప్రతిపత్తి పరీక్ష విభాగం అదనపు నియంత్రణ అధికారి డాక్టర్ వాసాల వర ప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ సంగీత తదితరులు అటానమస్ కళాశాలలో గల ప్రత్యేకతలను వివరిస్తూ, ఇంటర్మీడియట్ విద్యకు, డిగ్రీ కళాశాల విద్యకు గల ముఖ్యమైన తేడాలను తెలిపారు.

## నేరాలు-దారుణాలు



## మైనర్ బాలికపై అత్యాచార యత్నం

◆ బైక్ పై నుంచి దూకి తప్పించుకున్న బాలిక

◆నిందితుడు మేనమామనే

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

కరీంనగర్ రూరల్ మండలం చింతకుంట సమీపంలోని వడ్డేపల్లికి చెందిన ఓ మైనర్ బాలిక కరీంనగర్లోని ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలలో ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. అదే గ్రామానికి చెందిన వరుసకు మేనమామ అయ్యే వ్యక్తి కళాశాలలో దింపుతానని అమ్మాయిని బైక్ పై ఎక్కించుకొని హైదరాబాద్ రోడ్డు గుండా ఎల్ఎండి పరిసర ప్రాంతాల్లోకి తీసుకెళ్తుండగా అనుమానం వచ్చి అప్రమత్తమైన అమ్మాయి.. కాకతీయ కెనాల్ పరిసర ప్రాంతాల్లో బైక్ నుండి దూకడంతో బాలికకు స్వల్ప గాయాలయ్యాయి. దుస్తులు చిరిగిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి అమ్మాయిని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లారు. నిందితునికోసం గాలిస్తున్నట్లు ఎల్ ఎండీ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## మానవత్వం మంటగలిసిన వేళ

డ్రైనేజీలో పసికందు మృతదేహం లభ్యం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార

ఆ పసి పేగును డ్రైనేజీలో పడేసి మానవత్వం మంటగలిపింది ఓ గుర్తు తెలియని తల్లి. గోదావరిఖని రాజలక్ష్మి మ్రకాలనీ కమాన్ బోర్డు వద్ద గల డ్రైనేజీలో శుక్రవారం పసికందు మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అధికారులు అక్కడికి చేరుకొని పసికందు మృతదేహాన్ని బయటకు తీయించి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పసికందు మృతదేహాన్ని చూసిన ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామగుండం నగర పాలక సంస్థ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ కె.రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మానసిక సమస్యలతో విద్యార్థి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని భీముని దుబ్బ ప్రాంతానికి చెందిన వడ్లకొండ వశిష్ట (16) అనే విద్యార్థి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం వశిష్ట పుట్టుకతోనే కుడికాలు అంగ వైకల్యం కలిగి ఉన్నది. ప్రస్తుతం కరీంనగర్లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతనికి కరీంనగర్లో కంటి సమస్య రాగా అతని తండ్రి వడ్లకొండ మురళి రెండు రోజుల క్రితం ఇంటికి తీసుకొని వచ్చినాడు. మృతుడు వడ్లకొండ వశిష్ట అంగవైకల్యం కలవాడినని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్థాపం చెంది జీవితంపై విరక్తి కలిగి ఇంటి యొక్క మూడవ అంతస్తు మెట్ల సజ్జకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు . మృతుని తండ్రి వడ్లకొండ మురళి ఫిర్యాదు మేరకు కోరుట్ల ఎస్సై ఎం. చిరంజీవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం

జగిత్యాల టౌన్ ప్రభ వార్త

జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని తులసీ నగర్ ప్రాంతాల నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వ హించారు. డీజే పాటు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు కండ్లపెల్లి చెరువు వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. బోనాల జాతర కార్యక్ర మం లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడువాల లక్ష్మణ్, గంగపుత్ర సభ్యులు ఆర్మూర్ నరసయ్య గుమ్మల నర్సింగం, మాజీ కౌన్సిలర్లు ఆర్మల పవన్,నవీన్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య, సముద్రాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## గంఢ్రపల్లి పాక్స్ చైర్మన్ ను పరామర్శించిన ప్రణవ్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



జమ్మికుంట మండల పరిధిలోని గంఢ్రపల్లి పాక్స్ చైర్మన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతున్న ఆయనను శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయనకు అందుతున్న చికిత్సగురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన చికిత్స అందించాలని కోరారు. ప్రణవ్ వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-- హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వావిలాల ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని వావిలాల గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధుల మీద అవగాహన కార్యక్రమం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కీటకాలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అలాగే విద్యార్థులకు చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి చెబుతూ ప్రతి ఒక్కరూ ఈ కాలనుగుణ వ్యాధుల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్దు జార్జ్, ఏఎన్ఎం రమ, ఆశా కార్య కర్తలు మల్లేశ్వరి, మనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో నవజ్యోతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కోరుట్ల, ప్రభాతవార్త :** మెట్ పల్లి పట్టణంలోని మిని స్టేడియంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో కోరుట్లకు చెందిన నవజ్యోతి హైస్కూల్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తము ప్రతిభను ప్రదర్శించారు.ఇట్టి ప్రతిభ ప్రదర్శనకు జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి విద్యార్థులకు ప్రతిభకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ పోటీలలో ఆనంది, వర్షిత్, హర్షవర్ధన్, శ్రీనివాస్ లు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ విజయానికి ప్రేరణగా నిలిచిన పాఠశాల పిఈటి సాయికుమార్ ను అభినందిస్తు, ఈ విజయ వంతమైన ప్రయాణం వెనుక నిలిచిన ప్రిన్సిపాల్ సుజాతసుకుమారన్ నాయకత్వం, ప్రోత్స హం విద్యార్థులపై చూపిన శ్రద్ధ, పిఈటి కి అందించిన మార్గ నిర్దేశం ఈ గొప్ప ఫలితాలకు కారణమయ్యాయి.



## ఉప్పలపల్లి మాజీ సర్పంచ్ ను పరామర్శించిన వొడితల ప్రణవ్

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ శుక్రవారం కమలాపూర్ మండలం ఉప్పలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొల్లపెల్లి రవీందర్ ని వారి నివాసంలో కలిశారు. బొల్లపెల్లి రవీందర్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బొల్లపెల్లి రవీందర్ కి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:

కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ గ్రామంలోని బాయ్స్ హైస్కూల్, గర్ల్స్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు "మోడీ గిఫ్ట్" కార్యక్రమంలో భాగంగా 38 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు స్పెషల్ క్లాసులకు అటెండ్ కావడానికి ఇబ్బంది పడకుండా ఉండడానికి బండి సంజయ్



ఆలోచన మేరకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని, తలవంచి చదువుతే తల ఎత్తుకునే స్థితిలో ఉంటారని, జీవితంలో మంచి ఉద్యోగాలు సాధించి ఇలాంటి మంచి పనులు మీరు కూడా చేయాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాలల ఉపాధ్యాయుల బృందం, పిల్లల తల్లిదండ్రులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త** ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలని ప్రజలంతా సద్వి నియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల కావేరి గార్డెన్ లో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారి చొరవతో



మంజూరైన కోరుట్ల మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 108 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ లను పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, మాజీ ఎంపీపీ తోట నారాయణ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ లతోపాటు పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్ధిదారులు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## కాచారం గ్రామ సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేగా వినతి

మేడిపల్లి , ప్రభాతవార్త



మండలం లోని కాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తమ గ్రామంలోని పలు సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వ విప్ అది శ్రీను ను హైద్రాబాద్ లోని అధికార నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామ సమీపంలోని వరదకాల్వ నుండి కొత్తగా చెరువు లోనికి పైప్ లైన్ ద్వారా నీటిని నింపాలని, సబ్ స్టేషన్ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. కోరుట్ల డిపో కు చెందిన బస్సు సౌకర్యం కోరుట్ల నుండి ఒడ్డాడు వరకు పునరుద్ధరించాలని, సెల్ టవర్ పనులను త్వరగా ప్రారంభించాలని విన్నవించారు. స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## హై లేవల్ బ్రిడ్జి, రోడ్ల పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో పి ఎం జి వై పథకం ద్వారా నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి, చిన్న మెట్పల్లి నుండి కట్లకుంట, కట్లకుంట నుండి తొంబర్రావుపేట్ తారురోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇట్టి బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి వంతెన, వివిధ గ్రామాలకు వెళ్ళుటకు రోడ్ల పనులను నడుస్తున్నందున ప్రజలకు, జంతువులకు హాని జరగకుండా జాగ్రత్తగా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాణ్యత పరిమాణాలు పాటించాలని, అధికారులు సమన్వ యంతో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి , ఈపిఆర్ఓ లక్ష్మణరావు, మండల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, సంబంధిత ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా దేవాలయంలో ఆషాఢ మాస బోనాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాన ప్రాంతంలో గల శ్రీ దుర్గా మాత దేవాలయంలో ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలోని మహిళలంతా పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని పుర వీదుల విడుదల గుండా ఆలయం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యంగా బోనాలను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. సకాలంలో వర్షాలు పాడి పంటలు, పిల్లాపాపలు బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, అమ్మవారి భక్తులు ఆలయ నిర్వహాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఉండాలి

◆ జనన మరణ ధ్రువీకరణ పత్రాలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

◆ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా మరియు జిల్లా స్థాయి అధికారులతో ఆధార్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు జన్మించినప్పుడు వెంటనే సంబంధిత అసుపత్రి వారి ద్వారా జనన ధృవీకరణ పత్రం తీసుకోవాలని.అనుప్పత్రులలో పిల్లలకు టీకాలు వేసే సందర్భంలో ఆధార్ ద్వారా ఎన్రోల్మెంట్ ను ప్రోత్సహించాలని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆధార్ లేనట్లయితే నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మీసేవ కేంద్రాలలో జనన దృవీకరణ పత్రం ఆ సమయంలోనే ఆధార్ కార్డు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల ద్వారా 65 ఆధార్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్. నెల వయస్సు కంటే ఎక్కువగా ఉన్న పిల్లలు 52 వేలు,. 15 సరాలు పైబడి 81 వేలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక శిబిరాలు



నిర్వహించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు కొరకు దరఖాస్తు. చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా మారాలని, డూప్లికేట్ క్రింద తిరస్కరించబడిన వాటిని యు.ఐ.డి.ఎ.ఐ.కు సిఫారసు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మెగా శిబిరాలు నిర్వహించి జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనన ధృవీకరణ పత్రాల జారీలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆధార్ కార్డులో జనన తేదీ మార్పులోన దృవీకరణ పత్రానికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆధార్ కార్డు సంబంధిత గ్రీవెన్స్ పై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ బిఎస్ లత,రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి ఆర్ డి ఓ రఘువరన్, యుఐడిఏఐ। అధికారి నరేష్,, జిల్లాలీడ్ బ్యాంకు మేనేజర్ డి డబ్ల్యు నరేష్ వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గంగమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలో గంగమ్మ తల్లి బోనాల జాతర వేడుకలను గంగపుత్ర గుండ్ల శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఆలంకరించిన పల్లకిలో శ్రీ గంగామాత విగ్రహాన్ని ఉంచి కొబ్బరి కాయ కొట్టి గంగమ్మ తల్లి బోనాల వేడుకను ప్రారంభించారు. గంగాపుత్ర గుండ్ల తమ సంప్రదాయ వృత్తి అయిన చేపలు పట్టే పెద్ద వలన అందంగా అలంకరించి ప్రదర్శిస్తుండగా, మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ర్యాలీగా గుడి వరకు తరలి వెళ్లారు. ర్యాలీలో భాగంగా ప్రధాన రస్తాలో డీజే సౌండ్స్ తో పాటు సంప్రదాయల నృత్యాలు చేయడంతో పాటు చేపలు పట్టే విధానాలనువన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన ప్రదర్శించారు. అదే విధంగా డప్పు కళాకారులతో సైతం ప్రత్యేక నృత్యాలు చేశారు. గంగపుత్ర బెన్నలు నిర్వహించిన బోనాల వేడుకలను పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పూలు, పసుపు, కుంకుమలతో ప్రత్యేకంగా పూజించారు. ఈ సందర్భంగా అమ్మవారికి సమర్పించిన బోనాలను గంగపుత్రులు ప్రసాదంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం నాయకులు గుమ్ముల నర్సిగం, ఆరుమూళ్ళ నరసయ్య, మాజీ కౌన్సిలర్ తోపారపు లావణ్య రజనీకాంత్, జిల్లా ఫిషర్ మెయిన్ కమిటీ చైర్మన్ తోపారపు రజనీకాంత్, తోపారపు రాజు, ఆర్ముల ప్రమోద్,ఆర్ముల భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల పట్టణ ఎస్సై సుప్రియ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త




జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం సీనియర్ విద్యార్థినిలు జూనియర్లకు స్వాగతం ఉత్సవాలను ఆనంద ఉత్సాహాల మధ్య పట్టణంలోని ఆర్ కె కన్వెన్షన్ హాల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల టౌన్ ఎస్సై సుప్రియ మాట్లాడుతూ విద్యార్థినిలు సమాజంలో జరిగే అరాచకాల పట్ల ముఖ్యంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించాలని తాను కూడా మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి తన తండ్రి గారి కోరిక మేరకు పట్టుదలతో చదివి మొదటి ప్రయత్నంలోనే పోలీసు శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక అయ్యానని అయినను తాను ఇంకా మంచి స్థానానికి వెళ్లేందుకు పోటీ పరీక్షలకు సిద్ధమవుతానని, విద్యార్థినిలు కూడా తమ లక్ష్యాలను ఉన్నతంగా ఏర్పరచుకొని వాటి సాధనకు ముందుగా ఒక్కో విజయాన్ని సాధిస్తూ అంతిమ లక్ష ్యం వైపు వెళ్లాలని పది మందికి ఆదర్శప్రాయంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంటర్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు, ఇంజనీరింగ్, మెడిసిన్ లలో సీటు సాధించిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆత్మీయతతో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులను స్వాగతించగా, విద్యా సంస్థ పరిపక్వతను, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా ఈ వేడుకలు జరుపుకున్నారువిద్యార్థుల అబ్బురాన్ని రెట్టింపు చేసేలా కలశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు మార్గదర్శక ప్రసంగం చేశారు. ఆయన




మాట్లాడుతూ – విద్యాభ్యాసం అనేది కేవలం పుస్తకాలపైనే కాకుండా, విలువల పరంగా మన జీవన దిశను నిర్దేశించేదిగా ఉండాలి. ఈరోజు మీరు చేసిన మొదటి అడుగు రేపటి విజయం వైపు తీసుకెళ్లాలి" అని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్,కళాశాల సిబ్బంది కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. కలశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ సాధనకు ఆత్మవిశ్వాసం, వినయం, క్రమశిక్షణ అనేవి ఎంత ముఖ్యమో వివరిస్తూ స్పూర్తిదాయకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులే సమన్వయంతో నిర్వహించగా, పలు సాంస్కృతిక కార్యక్రమాలు జోష్ తో సాగాయి. పాటలు, నృత్యాలు, స్కిట్లు, క్విజ్ పోటీలతో వేడుకలు కాస్తా ఉత్సవంగా మారాయి. జూనియర్ విద్యార్థులు తమలోని కళా ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని ఈ వేదికగా పొందారు. అలాగే "బెస్ట్ ఫ్రెషర్", "బెస్ట్ టాలెంట్", "మిస్ ఫ్రెషర్", "మిస్టర్ ఫ్రెషర్" లాంటి విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.సీనియర్ విద్యార్థుల సమర్పణలో జ్ఞాపకాలు – జ్ఞానం" అనే థీమ్ తో విద్యార్థుల ప్రయాణం ప్రారంభదశ నుంచి ఉన్నత విద్యాకోసమైన సంకల్పం వరకు సాగాలని సూచించే ఓ చిన్న నృత్యాన్ని ప్రదర్శించగా, అందరినీ ఆలోచిం పజేసింది. పలువురు తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై కళాశాల నిర్వహణను ప్రశంసించారు. విద్యార్థుల కోసం ఈ స్థాయిలో సాంస్కృతిక, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పాఠ్యేతర కార్యక్రమాలు నిర్వహించడాన్ని వారు అభినందించారు. చివర్లో ప్రత్యేక విందుతో కార్యక్రమం ముగిసింది.ఇలా ఫ్రెషర్స్ డే కార్యక్రమం విద్యార్థుల మధ్య సాన్నిహిత్యాన్ని పెంచుతూ, శ్రద్ధతో విద్యాభ్యాసం చేసేందుకు స్పూర్తినిచ్చేలా నిలిచింది.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలి పెల్లి ఈశ్వర్ కుమార్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాలలో శ్రీ వివేకానంద పాఠశాల సంచలనం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు గ్రామం లోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఈనెల 12వ తేదీన వెలువడిన నవోదయ పరీక్ష ఫలితాలలో పాఠశాల లో చదువుతున్న ఉయ్యాల సంజయ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నవోదయ సీటు సాధించి సంచలనం సృష్టించారు. సందర్భంగా పాఠశాల కరస్పాండేట్ చంద్ర ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ విద్యార్థి ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చంద్రప్రకాష్ మాట్లాడుతూ శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేకంగా నవోదయ క్లాసులు ఎటువంటివి నిర్వహించకుండా క్లాస్ లో అందరితో సమానంగా అత్యుత్తమ బోధన బోధించడం జరిగిందని, విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ప్రత్యేక ఫీజులు, ప్రత్యేక క్లాసులు తీసుకోకుండా సాధారణ పాఠశాల సమయాల్లోనే అన్ని రకాల సూచనలు చేస్తూ విద్యార్థులకు బోధించడం జరిగిందని తెలిపారు. నవోదయ కోసం అన్ని పాఠశాలల లాగా ఎలాంటి ఫీజు తీసుకోకుండా ప్రత్యేక కోచింగ్ లు ఏర్పాటు చేయకుండా ప్రతి ఒక్క విద్యార్థికి కూడా నవోదయ గురుకుల కి సంబంధించి నాలెడ్జ్ ని అందరు విద్యార్థులకు సమానంగా బోధించడం తమ పాఠశాల ప్రత్యేకత అని తెలిపారు. తమ పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల కృషి అత్యుత్తమ బోధన వలన ఇంత గొప్ప విజయం సాధ్యమైందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# న్యూట్రిషన్ , డైటెటిక్స్ ఫలితాల్లో అట్ల సాత్విక ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శాతవాహన యూనివర్సిటీ తాజాగా విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో అట్ల సాత్విక న్యూట్రిషన్ మరియు డైటెటిక్స్ విభాగంలో డిస్టింక్షన్ సాధించి తన ప్రతిభను చాటింది.ఈ సందర్భంగా ఆల్ ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపల్ గోలి శ్రీనివాస్ అట్ల సాత్విక ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినుల కోసం కళాశాల అందిస్తున్న నాణ్యమైన బోధన, గైడెన్స్ ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని అట్ల సాత్విక తెలిపారు.



# మొక్కలతో ఆరోగ్యానికి మేలు

❖ మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:




పండ్లు, పూల మొక్కలతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని, అందుకే ప్రతి ఇంటికి మొక్కల పంపిణీ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు వెంకటరావుపేట్ లో ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రజలకు పూల,పండ్ల మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మొక్కలు కావలసినవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చి పూల,పండ్ల మొక్కలు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. చెట్లను నాటి సంరక్షించ వలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, పట్టణాన్ని సుంద రంగా, పచ్చదనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. డ్రై డే సందర్భంగా వార్డులలో వాడని కుండీలలో నీరు నిల్వ ఉన్న దానిని గమనించి అట్టి నీరును పారవోసి కుండీలను బోర్ల పెట్టించడం జరిగిందని, అలా నీరు నిల్వ ఉన్న ఉన్నచో లారా వ్యాప్తి చెంది దోమలు తయారై అనారోగ్యాల పాలవు తారని తెలిపారు. సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన జువ్వాడి నర్సింగరావు

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మహాలక్ష్మి అమ్మవారికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు సమర్పించారు.



అమ్మవారు దయతో కోరుట్ల నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉంది వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలతో రైతులు ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, కొమ్ముల సంతోష్ రెడ్డి , నాయిని సురేష్ గౌడ్ పూదరి రాము తదితరులు పాల్గొన్నారు. మహాలక్ష్మి అమ్మవారికి మొక్కులు చెల్లించిన యం.జి.గ్రూపు సభ్యులు ఆషాఢమాస బోనాల సందర్భంగా మెటుపల్లి పట్టణ శివారులోని మహాలక్ష్మి అమ్మవారికి యం.జి.గ్రూపు సభ్యులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మెటుపల్లి పట్టణ మరియు చుట్టూ ప్రక్కల అన్ని గ్రామాల ప్రజలందరూ చల్లగా ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కూరవాలని ప్రజలందరు పడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకొని మొక్కలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రాంప్రసాద్, ఆకుల ప్రవీణ్, అంగడి పురుషోత్తం, పన్నాల మాధవ రెడ్డి, జెట్టి లక్ష్మణ్, బొడ్ల గౌతమ్, కోరుట్ల రాజు, బీరుకుల విజయ్, పొల్కం శివ, రమేష్ యాదవ్ ధైవిక్ పటేల్, హిమాన్షు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్మెంటన్ షటిల్ కోర్టు ఎత్తు పెంచండి

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్పల్లి అంబేద్కర్ స్టేడియము లో నిర్వహిస్తున్న స్పోర్ట్స్ కార్యక్రమాలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వడి నర్సింగరావు స్టేడియంలో బ్యాట్మెంటన్ కోర్టు నిర్మించారు కానీ ఎత్తు తక్కువ ఉండటం వలన క్రీడాకారులకు ఆటల నియమా నిబంధనల ప్రకారం ఆడటానికి వీల్లేకుండా ఉంది. షటిల్ ఆడినప్పుడు కాక్ ఇనుప రేకులకు ఇనుప పైపులకు తగలటం వలన క్రీడాకారులకు ఇబ్బంది కలుగుతుంది ఏ టోర్నమెంట్ కూడా ఆడడానికి వీలు లేకుండా ఉంది. ఆటకు తగిన రూల్స్ ప్రకారం షటిల్ కోర్టు ఎత్తు పెంచగలరని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించడం జరిగింది. బ్యాట్మెంటన్ కోర్టు ను పరిశీలించిన జువ్వాడి నర్సింగ్ రావు బ్యాట్మెంటన్ కోర్టును పరిశీలించడం కోసం అధికారులను పంపిస్తాను అని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, జేరిపోతుల బాబు, ఆల్ రౌండర్ గంగాధర్, ప్రతాప్ రెడ్డి, మార్గం సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల ఆకస్మిక తనిఖీ

మల్లాపూర్ ప్రభాతవార్త :



మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధి లో యూరియా విక్రయాలను జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ శుక్రవారం నాడు ఆకస్మికం గా తనిఖీ చేశారు. చిట్టాపూర్, సిర్పూర్, మల్లాపూర్, ముత్యం పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో యూరియా విక్రయాల తీరు డీసీవో పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, పివోయెస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా పంట విస్తీర్ణం ఆధారం గా యూరియా విక్రయించాలని సూచించారు. జిల్లా సహకార అధికారి వెంట మెట్పల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏం. శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సహకార సంఘాల కార్యదర్శులు రవితేజ, రాజేశ్వర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని వర్షకొండ గ్రామంలో అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. వర్షకొండ గ్రామంలోని 311 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని వచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నెంబర్ చూసి ఎంజాయ్మెంట్ సర్వే చేయుటకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే లాండ్ రికార్డ్, తాహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసినారు. ఆయనతోపాటు తహసిల్దార్ వరప్రసాద్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన అధికారులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తహసిల్దార్ వరప్రసాద్ మధ్యాహ్నం భోజనంను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే అమ్మక పేట గ్రామంలో డిప్యూటీ తాహసిల్దార్ ప్రసాద్, కోమటి కొండాపూర్ గ్రామంలో వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంట చేసే పాత్రలు వంటకు ఉపయోగించే పరికరాలు వంట సామాగ్రి ఎప్పటికప్పుడు నాణ్యతగా ఉండాలని మధ్యాహ్నం భోజనం నిర్వహకులకు సూచించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్, కోమటి కొండాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ఎస్‌పి నీటి విడుదలకు కృషి

◆ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

◆ఎస్సారెస్పీ నీటి విడుదల చేయాలని జువ్వాడికి రైతుల వినతి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రైతులకు సాగునీటి సౌకర్యంలో భాగంగా ఎస్ఆర్ఎస్‌పి నీటి విడుదలకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలంలోని వెల్లుల్ల జగ్గాసాగర్, మేడిపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఎస్సారెస్పీ కెనాల్ లో నీరు లేక పంట పొలాలు ఎండిపోతు న్నాయని పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు దృష్టికి శుక్రవారం తీసుకెళ్లారు. ఈసందర్భంగా వెంటనే స్పందించిన జువ్వాడి నర్సింగరావు ఎస్సారెస్పీ సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఎస్సారెస్పీ నీటి విడుదల చేయాలని అధికారులకు తెలుపగా.. అధికారులు సానుకూలంగా స్పందించి, నీటి విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు నర్సింగరావు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల లింగారెడ్డి, జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, పిడుగు తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ కు సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి తహశీల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీక రించిన యన్.నీతను శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో జగ్గసాగర్ మాజీ యంపిటిసి పుల్ల జగన్‌గౌడ్ మర్యాద పూర్వ కంగా కలిసి, సన్మానిం చారు. ఈకార్యక్రమంలో ఆర్ ఐ ఉమేష్, ఎల్ల చంద్రయ్య, రాజేంద్ర ప్రసాద్, బొమ్మెన రఘుపతి, సురేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సిమ్స్‌లో ఎంబిబిఎస్ ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఉద్యోగస్తుల కోటాలో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (సిమ్స్) రామగుండం కాలేజీలో 7 సీట్లు ఖాళీగా ఉన్నాయని యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నట్లు ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. ఈ కాలేజీ కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్స్ వరంగల్ తెలంగాణ స్టేట్ కిందకు వస్తుందని తెలిపారు. సింగరేణి అధికారులు, ఉద్యోగుల పిల్లలు ఎంబిబిఎస్ కోర్సులో చేరుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిఎం పేర్కొన్నారు.

## జయశంకర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ నిర్మాణాన్ని ఇరిగేషన్ అధికారులు శుక్రవారం అడ్డుకున్నారు. మండల పరిధిలోని ముస్తఫా నగర్ గ్రామ శివారులోని నమాజ్ చెరువు సమీపంలో విగ్రహ నిర్మాణానికి వారం రోజుల క్రితం భూమి పూజ నిర్వహించారు. పునాది తీసి పిల్లర్ ఏర్పాటుకు పనులు జరుగుతున్న క్రమంలో ఎలాంటి అనుమతులు లేకుండా చెరువు సమీపంలో విగ్రహ నిర్మాణం చేపడుతున్నారని ఇరిగేషన్ అధికారులు విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. పిల్లర్ ను తొలగించి అప్పటికప్పుడు ప్రొక్లైన్ తో పునాదిని పూడ్చివేశారు. ఇదేమిటని విగ్రహ నిర్వాహకులు గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఇరుపక్షాల మధ్య కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితికి దారి తీసింది. జయశంకర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకొని పిల్లర్ తొలగించడంపై అధికారులు ప్రవర్తించే తీరుపై గ్రామస్తులు తీవ్రంగా మండిపడ్డారు. ముందస్తు పర్మిషన్ ద్వారానే విగ్రహ నిర్మాణం చేపడు తుండి ఉన్నఫలంగా విగ్రహ నిర్మాణాన్ని ఎలా అడ్డుకుంటారని గ్రామస్తులు అధికారులతో



వాగ్వివాదానికి దిగారు. పోలీసుల సహాయంతో ఇరిగేషన్ అధికారులు విగ్రహ పిల్లర్ ను తొలగించి పునాదిని పూడ్చి వేశారు. పూడ్చివేసిన సంఘటన వద్దనే మండల విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు బైఠాయించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రమాకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేయడం సరికాదని సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు వ్యవహరించిన తీరుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# సిరిసిల్ల వార్త

## సరస్వతి పాఠశాలలో బోనాల పండుగ.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలంగాణ పండుగ బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల పండుగ కార్యక్రమాన్ని వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ పూర్ణిమ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## కలెక్టర్ సారు మమ్ములను ఆదుకోండి

### ఒక్కాగానొక్కకొడుకు గల్ఫ్ లో మరణించాడు..

..ఎల్లారెడ్డిపేట జూలై 18 ప్రభాత వార్త :



ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో స్వశక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎరువుల దుకాణం ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కోరుట్లపేట గ్రామానికి చెందిన మొకిన్ పల్లి నరసవ్వ నరసయ్య అనే నిరుపేద దళిత వృద్ధ దంపతులిద్దరు స్వయంగా కలిసి మొరపెట్టుకున్నారు, శిథిల అవస్థలో ఉన్న గుణ పెంకుల ఇల్లు తప్పా తమకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని నిరుపేద దళిత కుటుంబానికి చెందిన వారమని తమ ఏకైక కుమారుడు సుమన్ (27 ) బ్రతుకుదెరువు కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ మరణించాడని దీంతో తాము అనాదలయ్యామని కూలి నాలి చేసుకుని జీవనాన్ని కొనసాగిస్తున్నామని రెక్కాడుతేగాని డొక్కాడని కుటుంబ పరిస్థితి తమదని తమను ఆదుకోవాలని వారు రెండు చేతులు జోడించి కలెక్టర్ కాళ్ళ వేళ్ళపడి బ్రతిమిలాడారు, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నరసవ్వ రెండు చేతులతో పట్టుకొని నీకు ఫైలేరియా ఉందా నీకు నెలనెల పెన్షన్ వస్తుందా! లేదా ! అని అడిగి తెలుసుకున్నారు , ఆమె వస్తుందనే జవాబు చెప్పారు, అక్కడే ఉన్న డి ఆర్ డి ఏ శేషాద్రి ని ఎంపీడీవో సత్తయ్య ను గ్రామపంచాయతీ కార్యదర్శి సుస్మిత ను నరసవ్వ నరసయ్య ల కు రెండు లక్షల రూపాయలు తక్షణ సహాయం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు, త్వరలో మరో మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శనివారం బాధితులను తీసుకొని రావలసిందిగా పంచాయతీ కార్యదర్శి సుస్మితను కలెక్టర్ ఆదేశించారు, బాధితులు నరసయ్య నరసవ్వలు జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు అక్కడున్న గ్రామస్తులంతా మాజీ సర్పంచ్ మెడిశెట్టి దేవేందర్ , ఏ ఎం సి డైరెక్టర్ రవీందర్ , కలెక్టర్ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు అక్కడ ఏ ఎం సి చైర్మన్ షేక్ సాబేర బేగం గౌస్ బాయ్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి, కాంతారావు, రమేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు

## మరణించిన వారి కుటుంబలను పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

వీర్నపల్లి ప్రభాత వార్త



: మండలంలోని ఉమ్మడి మద్దిమల్ల గ్రామాలలో మాజోజు స్వరూప, మల్లారపు పోచవ్వ గత వారం రోజుల క్రితం మరణించగా శుక్రవారం రోజు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మరణానికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని పరామర్శించటం జరిగింది కార్యక్రమంలో మండల సెస్ డైరెక్టర్ మల్లేశం, తాజా మాజీ జెడ్పి కో అప్సన్ చాంద్ పాషా, జిల్లా బంజారా సంఘం గుగులోతు సురేష్ నాయక్,బి ఆర్ ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు శ్రీరాం నాయక్,వీర్నపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి,గర్జనపల్లి మాజీ ఉపసర్పంచ్ దర్శనాల రామస్వామి, మల్యాల అశోక్, ప్యాట్ల రవి, చందనపు విట్టల్ తదితరులు ఉన్నారు

## వీర్నపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహ

వీర్నపల్లి ప్రభాత వార్త:

వీర్నపల్లి మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌లో సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నమూనా ఎన్నికలు (మాక్ ఎలక్షన్స్) నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడానికి స్కూల్ హెడ్ బాయ్ హెడ్ గర్ల్ ఎన్నికలు నిర్వహించబడ్డాయిఈ ఎన్నికల్లో హెడ్ బాయ్ 1 గా జగదీశ్వర్ (9వ తరగతి), హెడ్ బాయ్ 2 గా గణపతి (9వ తరగతి) ఎన్నికయ్యారు. అలాగే హెడ్ గర్ల్ 1 గా ప్రహర్ష (10వ తరగతి), హెడ్ గర్ల్ 2 గా ధరణి (10వ తరగతి) గెలుపొందారుఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. అశోక్ మాట్లాడుతూ,"ఈ మాక్ ఎలక్షన్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఓటింగ్ విధానం, ఎన్నికల నిర్వహణ వంటి ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకున్నారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. అనూష, చంటి బాబు, ప్రతాప్ కుమార్, సురేందర్, రామస్వామి, బాలాజీ,శ్రీ నివాస్, మధు, లక్ష్మణ్, మహేష్, సంజయ్, యోనా, రామచంద్రం, సతీష్, వినోద్, నాగరాణి, రవి, అలేఖ్య, స్వాతి తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర సాయ మంత్రి ఆధ్వర్యంలో బిజెపిలో చేరిక



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

కేంద్ర హోం శాఖ సాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు శుక్రవారం బిజెపిలో చేరారు.మండలములోని దాచారం గ్రామానికి చెందిన పొన్నం రమేష్,మారవేణి చంద్రశేఖర్, గజ్జెల రాజమల్లు,నరిగే మల్లేశం,కట్కూరి అరుణ్, మారవేణి రాజు,కావటి దయాకర్,మ్యాకల మల్లేశం, బర్ల శ్రీనివాస్,కొండి కొప్పుల రవి,గాలి పద్మ, కొండికొప్పుల మధురమ్మలకు జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పలువురు మాట్లాడుతూ ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరామని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,మండల ఇంచార్జ్ అడిచెర్ల రాజు,గ్రామ బిజెపి బూత్ అధ్యక్షులు మారవేణి రాజు,మాజీ సర్పంచ్ చెప్యాల గంగాధర్,జాప శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల బలోపేతానికి కృషి

### జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి

### మండలంలో పలు సంఘాలకు భూమి పూజ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సంఘాల బలోపేతానికి బిజెపి కృషి చేస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి అన్నారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రూ. ఐదు లక్షలతో మున్నూరు కాపు సంఘ భవనం, మండల పరిధిలోని నర్మాల గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణానికి రూ. ఐదు లక్షలు, సముద్ర లింగాపూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనానికి రూ.ఐదు లక్షల కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ నిధుల ద్వారా మంజూరైన పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలోనే పార్టీలు కానీ అభివృద్ధిలో అందరూ అందరూ భాగస్వాములు కావాల ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోడీ కిట్లయిన సైకిల్లు పంపిణీ జరిపినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్. జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ , ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, నాయకులు పత్తి స్వామి రాజ్, రాజు గౌడ్, ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, దేవేందర్ యాదవ్, డాక్టర్ సత్యనారాయణ, రాజిరెడ్డి, నరేష్, నారాయణ, దేవా గౌడ్ లతోపాటు ఆయా సంఘాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



# పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

▶ విద్యార్థినిలు తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

▶పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త



నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తును అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించేశామన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మెస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో జేసి వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్టీవో గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, గణేష్ , తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటి ఆద్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ... గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎ,సి,బి దాడులు చేపడుతున్నారన్నారు. 
జైల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కులుస్థులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్ధవంతమైన సేవలదించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

చందుర్తి, జూలై 18: ప్రభాతవార్త





పోలీస్ సిబ్బంది పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సమర్ధవంతమైన సేవాలందించాలని, అప్పుడే ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. శుక్రవారం వార్షిక తనఖీలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్ తో పాటు సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్, కిట్ ఆర్టికల్స్ తనిఖీతో పాటుగా పోలీస్ స్టేషన్ లోని విభాగాల పనీతీరు పలు రికార్డులను పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, దర్యాప్తులో వున్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరును అభినందించారు. ఆనంతరం సర్కిల్ కార్యాలయంలో క్రైం రికార్డు లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని సీఐ కి సూచించారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షిచాలన్నారు. గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో మంచి సస్సబంధాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్ధాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్ధాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటారు. స్టేషన్ లో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు. రమేష్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా సహకారం అందిస్తా

❖ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం సహకారం అందిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ చొరవతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం మంజూరు పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రజలు ఏ పార్టీకి చెందిన వారైనా, సమస్యను తనకు తెలిపితే.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు సాగునీటి కొరత, విద్యుత్ కోతలు లేవని, ప్రస్తుతం రైతుల పరిస్థితి చూస్తే జాలేస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇళ్ళు నిర్మించి బిల్లులు పొందాలని సూచించారు. మెటుపల్లి మండల పరిధిలో 76 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ని పంపిణీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నల్ల తిరుపతి రెడ్డి, పుల్ల జగన్, శ్రీధర్, పీసు తిరుపతి, ఆరేళ్ళ రాజగౌడ్, దుద్దుల తిరుపతి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారిని త్వరగా పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



వర్షాలతో రహదారి చెడిపోయే వర్షపు నీరు నిలవడంతో రహదారిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశించారు. జగిత్యాల పట్టణంలోని 38 వ వార్డు పార్క్ కాంప్లెక్స్ నుండి కొత్త బస్టాండ్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యను స్థానికులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన జీవన్ రెడ్డి వెంటనే రహదారిని అధికారులతో కలిసి పరిశీలించారు రహదారికి కావలిసిన తగు నిధులు సమకూర్చే విదంగా చొరవచేపట్టి రహదారి సమస్య పరిష్కరింపబడే విదంగా కృషి చేస్తానని జీవన్ రెడ్డి తెలిపారు

# టీయూడబ్ల్యూజె హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్ష,కార్యదర్శులుగా నాగరాజు,నవీన్

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:





టీయూడబ్ల్యూజె హెచ్ 143 ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా మెటుపల్లి సాక్షి విలేఖరి కాటం నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా వార్త మెటుపల్లి ఆర్సీ ఇంచార్జి బెజ్జారపు నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్ లు శుక్రవారం తెలిపారు. వీరి నియామకానికి సహకరించిన జిల్లా బాద్యులకు, మెటుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు (హెచ్ 143)లక్కం మల్లేష్, సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవితా కేంద్రాలకు పంపాలి

**⊙కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను జిల్లాలో ఉన్న వివిధ భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం ముఖరంపురలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న 38 మంది పిల్లల తల్లిదండ్రులకు టిఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలీం కో సంస్థ ద్వారా గతంలో ప్రత్యేక అవసరాలు ఉన్న భవితా కేంద్రంలోని విద్యార్థుల కోసం క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఇందులో పిల్లల మానసిక స్థితిని బట్టి వారికి అవసరమైన లెర్నింగ్ మెటీరియల్ ఏమిటన్నది గుర్తించామని తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక అవసరాలున్న 38 మంది విద్యార్థులకు ఈ మెటీరియల్ అందించామన్నారు. జిల్లావ్యాప్తంగా 1485 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా కొంతమందిని మాత్రమే భవిత కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. భవిత కేంద్రాల్లో అనుభవజ్ఞులైన ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు వివిధ పద్ధతుల ద్వారా బోధిస్తారన్నారు. దీంతో మానసిక దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల మనోవికాసం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం తరఫున ప్రతినెలా



కొంత ఆర్థిక సహాయం కూడా అందుతుందని, అందువల్ల ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను ఈ కేంద్రాలకు పంపించాలని కోరారు. వారి బాధ్యతను ప్రభుత్వం కూడా తీసుకుంటుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన వారిలో చాలామందికి పరిపూర్ణత వచ్చిందని అన్నారు. వీలైనంత మేర మేనరిక వివాహాలు చేసుకోవద్దని, గర్భిణీగా ఉన్నప్పుడు టీఫా స్కాన్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. ఈ స్కాన్ ద్వారా పుట్టబోయే శిశువుల లోపాలను గుర్తించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడే కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**⊙పర్లపల్లిలో కలెక్టర్ తో కలిసి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన కవ్వంపల్లి**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోవచ్చాక కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని రైతు వేదికలో మొగిలిపాలెం, నల్లగొండ, బాలయ్యపల్లి, మక్త, పర్లపల్లి, పోలంపల్లి, నర్సింగపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి ఆయన కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ. గత పాలకులు పదేళ్ల కాలంలో ప్రజలకు ఉపయోగపడే పనులేవీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు పనికొచ్చే పనులు చేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చి మాటకు కట్టుబడి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, దీని కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాలశాఖామాత్యులు కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంతగానో శ్రమించారని కొనియాడారు. కొత్త రేషన్ కార్డులు పొందడం కలగా మారిన పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కార్డులిచ్చి వారి ఏళ్లనాటి కలను సాకారం చేశామన్నారు. 2014 కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డులు ఇవ్వగా, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇప్పుడు మళ్లీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. పేదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులే కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వలేక పోయిందని ఆయన విమర్శించారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను గత బీఆర్ఎస్ పాలకులు ఎందుకు ఇవ్వలేకపోయారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంటుందని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందుతుందని, కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్షి మ్మనారాయణగౌడ్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాచపల్లి సరిత, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, మామిడి అనిల్ కుమార్, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్ , పోలు రాము, రమేశ్, బండారుపెల్లి లక్ష్మణ్, కాసర్ల సంపత్, బుర్ర అజయ్, దొంత శ్రీనివాస్, చెన్నబోయిన రవి, పెంట వినోద్ కుమార్, గుంటి మల్లేశం, మెరుగు మోహన్, బి.సంపత్, బి.శ్రీనివాస్, రజాక్, ఆశిక్ పాషా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సిపి గౌస్ ఆలం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి కమీషనర్‌కు స్వాగతం పలికారు. కమీషనర్ సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరంకమీషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పరేడ్‌ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలోని స్వాధీనం చేసుకున్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ సమన్ల జారీ, టీఎస్‌కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈసాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లుగా, సబ్‌సెక్టార్లుగా విభజించి, వాటికి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్‌లో అన్ని రకాల విధులను నేర్చుకోవాలని, రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రికార్డుల మెయింటనెన్స్ , పోలీస్ స్టేషన్ పర్యవేక్షణ బాగుందని ఇన్స్పెక్టర్ నిరంజన్‌రెడ్డి అతని సిబ్బందిని పోలీస్ కమిషనేర్ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు లక్ష్మారెడ్డి, తాంద్ర నరేష్ తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్‌లో షుగర్ బోర్డ్ ఏర్పాటు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:




విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లను అలవర్చాలని, వారికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే విధంగా ప్రణాళికలను రూపొందించవలసిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో సిబిఎస్ఈ నియమావళి ప్రకారం ఏర్పాటు చేసినటువంటి షుగర్ బోర్డు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు సీబీఎస్ఈ వారు దేశవ్యాప్తంగా షుగర్ బోర్డులను ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఈ బోర్డుల ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లను తెలుపవచ్చని, వారు తీసుకున్నటువంటి ఆహారాలలో కూడా మార్పు తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. అధికంగా చక్కెరను వినియోగించడం వలన విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమస్యల ద్వారా విద్యార్థులు విజయాలను సాధించలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఆహారపు అలవాట్ల గురించి మరింత అవగాహనతో నిర్ణయాలు తీసుకునేందుకు ఇది అద్భుతమైనటువంటి అవకాశమని అన్నారు. ఆరోగ్యకరమైన బాటలను వేయడం కీలకమైన అంశం అని చెప్పారు. అధిక చక్కెర తీసుకోవడం వలన కలిగే నష్టాల గురించి విస్తృతంగా అవగాహన కల్పించడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాటును ప్రోత్సహించడం లక్ష్యంగా మధుమేహాన్ని నియంత్రించడమే ధ్యేయంగా విద్యార్థుల్లో జంక్ ఫుడ్స్, కూల్ డ్రింక్స్ పట్ల ఆసక్తిని తగ్గించడానికి ఈ బోర్డును ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అధిక చక్కెర వినియోగంతో సంబంధం ఉన్న ఆరోగ్య ప్రమాదాల గురించి, ఆరోగ్యకరమైన ఆహార ప్రత్యామ్నాయాలను గురించి తెలియజేశారు. ముఖ్యంగా శరీరంలో అధికంగా చక్కెర ఉండడం వలన అనేక సమస్యలు ఎదురవుతాయని ఆ సమస్యలకు ఎటువంటి పరిష్కారం దొరకలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు రానున్న రోజుల్లో తమ పుట్టినరోజు వేడుకలను, ఇతర ఇతర వేడుకలను చాక్లెట్లు బదులుగా పండ్లను పంచాల్సిన అవసరం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నాటికలు చాలా ఆలోచింపచేసాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# భగవతి పాఠశాలలో బోనాల సంబరాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ భగవతి పాఠశాలలో బోనాల సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చక్కని సంప్రదాయ దుస్తులతో, తలపై బోనాలతో పోతు రాజులు వెంట రాగా ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థులు బోనాల విశిష్టతను, సాంస్కృతిక, చారిత్రక నేపథ్య మును వివరించారు. వాతావరణ మార్పుల వలన వచ్చే వ్యాధుల నుండి రక్షించడానికి దైవానికి, వైద్యానికి ఉన్న సంబంధం కూడా చక్కగా వివరించారు. మట్టి కుండ, పసుపు, వేపాకు ఎలా ఔషధాలుగా ఉపయోగపడతాయో తెలిపారు. విద్యార్థులు చక్కని నృత్యాలతో అందరినీ అలరించారు. కో ఆర్డినేటర్స్ రామ్మోహన్ రావు, కళావతి విద్యార్థులకు సందేశాన్నిస్తూ బోనాల ప్రాముఖ్యతను వివరించారు. నృత్యాలతో అలరించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# ఎకె47గా మారి.. ఓట్లేసిన ప్రజలను హింసిస్తావా..?

### ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై ప్రణవ్ ఆగ్రహం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు అన్న విషయాన్ని మర్చిపోరాదని అలసిపోయిన గుండెకు అండగా నిలిచి ఓట్లేయండి అని అర్థించిన కౌశిక్‌రెడ్డి ఈరోజు సీనిమా రీల్స్ తీస్తూ అదే స్టైల్‌లో ఎకె 47నవుతా.. అని సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టడం అవివేకం అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజలు ఓట్లేసి గెలిపించిన పాపానికి ఎకె 47 అవుతానని ఎవన్ని బెదిరిస్తున్నావు..? నీ ఎకె 47కంటే ప్రజలకు ఓటు అనే వజ్రాఆయుధం లక్ష రెట్లు మిన్న అన్న సంగతి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి గుర్తేరుగాలని ప్రజలను బెదిరించిన అనుచితమైన పోస్టులు సోషల్ మాద్యమాలలో పెట్టిన ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ కౌశిక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. నియోజకవర్గంలో ప్రజలు కష్టసుఖాలు గాలికి వదిలేసి దేశాలు పట్టుకుని తిరుగుతున్న కౌశిక్‌రెడ్డి గడిచిన 19నెలల కాలంలో నీ వల్ల ఈ నియోజకవర్గ ప్రజలకు ఒరిగిందేమిటి..? ఎమ్మెల్సీగా, విప్‌గా ఉన్న కాలంలో నువ్వు ఒరగబెట్టింది ఏమిటి అంటూ అభివృద్ధిపై ప్రణవ్ ఎక్కడైన చర్చకు సిద్ధమేనని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి సవాల్ విసిరారు. అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోకు కట్టుబడి అంచ లంచెలుగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న అమలు చేసుకుంటూ వస్తున్నామని ఒడితల ప్రణవ్ స్పష్టం చేసారు. ఆరు గ్యారెంటీలతో పాటు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాయితీలు అన్ని ఏకకాలంలో అమలవుతున్నా యన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేసిన అప్పులకు ప్రతినెల 6వేల కోట్ల రూపాయల వడ్డీలు చెల్లిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరుపై విలేకరుల సమావేశంలో ప్రణవ్ ఏకదాటిగా




వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని, ప్రభుత్వంపై కోపం ఉంటే అసెంబ్లీలో తేల్చుకోవాలని, ప్రజలపై కోపం ఉంటే ఓట్లేసిన పాపానికి పుట్టగతులు ఉండవన్నారు. గత రెండు, మూడు మాసాలుగా బిజెపి, బిఆర్ఎస్ నాయకులు రహస్య మంతనాలు జరుపుతూ, వారి రాజకీయ రంగులను మార్చుకుంటున్నారని ఎవరు ఏ పార్టీలకు వెళ్తారో..? కొద్ది రోజుల్లో ప్రజలు చూస్తారని కాంగ్రెస్ నేత ప్రణవ్ జోస్యం చెప్పారు. రేపు కొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో రాజకీయ లబ్దిపొందడానికి ఎన్నడు నియోజకవర్గంవైపు కన్నెత్తి చూడని నాయకులు పదే పదే చక్కర్లు కొడుతున్నారని ప్రజలు నీతి, నిజాయితీలకు కట్టుబడి వారు ఇవ్వవల్సిన తీర్పును ఇచ్చి తీరుతారని ఒడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేసారు.

### మహిళల సాధికారత చుట్టే.. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక కుటుంబంలో ఒక మహిళ విద్యావంతురాలైతే ఆ ఇంటిల్లిపాది అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతుందని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల పేరిట రేషన్‌కార్డులు, మహిళ పేరిట ఇందిరమ్మ ఇండ్లు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు చేపడుతూ ప్రభుత్వ ప్రజాపాలన సమగ్రంగా మహిళల సాధికారతపై కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రణవ్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సన్నబియ్యం పంపిణీ వల్ల ఒక కుటుంబానికి నెలకు 1500-1800 రూపాయలు ఆదా అవుతున్నాయని, గ్యాస్‌కు 500 రూపాయలు ఆదా అవుతుందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మరో 500 రూపాయలు ఆదా అవుతున్నాయని, ఉచిత విద్యుత్ వల్ల 500 రూపాయలు అదా అవుతున్నాయని ఒక్కొక్క కుటుంబానికి 3000-4000 రూపాయల వరకు ఆదా అవుతున్న విషయాన్ని ప్రణవ్‌బాబు లబ్దిదారులకు వివరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని, అనాటి ఇందిరమ్మ ప్రజాపాలనను మరో మారు ప్రజలకు అందించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పడుతున్న తపన అంత ఇంత కాదని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శు రాములు, ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, బొంగోని వీరన్న, పుల్లూరి సదానందం, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్లపల్లి నాగరాజు, మహ్మద్ సజ్జు, పూదరి రేణుక శివకుమార్, పాతకాల అనిల్, కూతాడి రాజయ్య, శ్రీపతి నరేష్, ఎలగందు శ్రీహరి, తిరుపతి రెడ్డిలతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# మున్నూరు కాపు సమావేశానికి తరలి వెళ్లిన జమ్మికుంట మున్నూరు కాపు సంఘం నాయకులు



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లాలోని మున్నూరు కాపు సామాజిక బంధుత్వాన్ని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్తు కార్యాచరణలపై చర్చించేందుకు శుక్రవారం కరీంనగర్ లోని బృందావన్ గార్డెన్ లో జిల్లా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని 20 గ్రామాల మున్నూరు కాపు సంఘం నాయకులు కదలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జీ పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, కౌన్సిలర్ పొనగంటి సారంగం, సాయిని రవి, పుప్పాల రాజారావు, జమ్మికుంట, ఇల్లందకుంట మండల అధ్యక్షులు తోట లక్ష్మణ్, రమేష్, నాయకులు ఆకుల రాజేందర్, పంతాటి రవిందర్, శెట్టి రాజమౌళి, ఎడ్ల రాజేందర్, చందా మహేందర్, ఏబూషి ఓదెలు, మహిపాల్, కడారి స్వామి, పొనగంటి రవిందర్, జెమిని సురేష్, పొనగంటి సతీష్, నీరటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఈటల వర్గీయుల సమావేశం

### -- నేడు ఈటల వద్దకు ప్రయాణం....?



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బిజెపి మండల ఈటల వర్గీయులు సుమారు వంద మంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు 2021 లో ఈటల బిజెపి ఎమ్మెల్యే గా పోటీచేసినప్పటి నుండి ఈటల వర్గీయులతో పాటు గతములో పార్టీలో కొనసాగుతున్న నేతలంతా ఏకధాటిగా పనిచేసి ఈటల గెలుపు కోసం కృషి చేశామన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ గెలుపు కోసం అందరం సమన్వయంతో గెలిపించు కొన్నప్పటికి గత కొంతకాలంగా మా వర్గంకు, మండలంలో బండి సంజయ్ వర్గీయులకు మండల అధ్యక్ష పదవి తో పాటు జిల్లాలో సైతం పదవులు ఉండడంతో పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించక పోవడం, గుర్తించకపోవడం, ప్రాధాన్యత లేకపోవడం అసహనానికి గురువుతున్నామని వాపోయారు. ఒక ప్రక్క మంత్రి బండి సంజయ్ వర్గాలు లేవని, మోడీదే ఒకే పార్టీ అని చెపుతున్నప్పటికి హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ మాడ గౌతం రెడ్డి తో పాటు కొంత మంది ముఖ్య నేతలకు మంత్రి బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఉన్నప్పటికి ఎలాంటి సమాచారం అందకపోవడంతో సహనం కోల్పోయి గురువారం పార్టీ పదవికి రాజీనామా చేశాడు. ఈ తతంగం పై ఎంపి ఈటలకు సమాచారం అందించి, ఆయనను వివరించేందుకు నేడు హైదరాబాద్ కు ప్రయాణానికి సిద్ధమైనట్లు మండల సీనియర్ నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెద్ది మల్లారెడ్డి, మారముల్ల కొమురయ్య, ఎనగంటి శ్రీనివాస్, దాసారపు రాజు, మోటం వెంకటేష్, తిప్పని సమ్మయ్య, అశోక్ తో వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.

# ఎంపి ఈటల వర్గం నాయకుల ప్రత్యేక సమావేశం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** మాజీ మంత్రి, మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అభిమానులు శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపిలో తాము చేరినప్పటి నుండి తమను ఎంపి, కేంద్రమంత్రి బండి సంజయ్ వర్గానికి చెందిన నాయకులు రెండవ శ్రేణి నాయకులుగా పరిగణిస్తున్నారని, ఈటల అభిమానులకు గాని ఈటలతో బిజెపిలో చేరిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వక పోవడం, సమావేశాల సందర్భంగా తమకు ఆహ్వానాలు ఇవ్వకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపికి పెద్దగా ఆదరణ లేని సమయంలో ఈటల రాజేందర్ బిజెపిలో చేరారని, ఈటల రాజేందర్ బిజెపిలో చేరిన తర్వాత నియోజకవర్గంలో అప్పటి వరకు బిజెపికి కేవలం 16 శాతం మాత్రమే ఓట్లు వచ్చేవని, ఈటల చేరిన తర్వాత అది 36 శాతానికి పెరిగిందని, అయినప్పటికి బిజెపిలో ఉన్న బండి సంజయ్ వర్గం వారు తమను ఎదగకుండా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల పార్టీ పదవుల పంపకంలో కూడా హుజురాబాద్ నియోజకవర్గం



లోని ఐదు మండలాల్లో ఒక్క మండలంలో కూడా ఈటల అభిమానులకు చోటు దక్కకుండా బండి సంజయ్ వర్గం ప్రయత్నం చేసిందని వారు అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నప్పటికి తమను బండి సంజయ్ వర్గానికి చెందిన నాయకులు అవ మానించడం, తక్కువ చేసి చూడడం ప్రాధాన్యత ఇవ్వకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే పార్టీలో ఉన్న కార్యకర్తలకు ఒకే రకంగా అవకాశాలు ఉండాలి కానీ బిజెపిలో మాత్రం బండి సంజయ్ వర్గానికి రెడ్ కార్పెట్ వేస్తూ తమకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హుజురాబాద్ లో జరిగిన బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి కూడా తమకు ఆహ్వానం ఇవ్వలేదని వారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గంగాడి కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలు పోతూ తనకు నచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ ప్రశ్నించే వారిని దృష్టిలో పెట్టుకొని అధిష్టానానికి ఆ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జిల్లా అధ్యక్షుడు హుజురాబాద్ వాసి అయినప్పటికి హుజురా బాద్ లో ఏ ఒక్క కార్యక్రమం కూడా పార్టీ పరంగా జరగడం చేయడానికి కేవలం వాట్సాప్ ప్రకటనలు చేయడం తప్ప కనీసం స్థానిక విలేకరులతో కూడా ఆయన మాట్లాడడని అన్నారు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ద్వారా పార్టీకి మైలేజీ వస్తుండగా ఆయన మాత్రం అంటి ముట్టనట్లు సమాచారాన్ని కార్యకర్తలకు, విలేకరులకు కూడా ఇవ్వకుండా ఉంటాడని, అందువల్లనే హుజురా బాద్ బిజెపిలో నాయకులు ఉత్సాహంగా ఉండరని వారు అన్నారు. ఎంతో కాలంగా పార్టీలో తమకు నిరాదరణ జరుగుతున్న ఓపిక పట్టామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు బండి సంజయ్ వర్గం మొండి చేయి చూపుతుందని, అందుకే తాము తాడోపేడో తేల్చుకుంటామని వారు అన్నారు. శనివారం వాహనాల్లో హైదరాబాద్ కు తరలి వెళ్లి ఈటల రాజేందర్ ఇంటి వద్ద తమ భవిష్యత్తు గురించి చర్చించి నిర్ణయం తీసుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల బిజెపి ఈటల అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసుల అందచేత

**చిట్యాల, జులై 18, ప్రభాతవార్త** స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల జూనియర్ అసిస్టెంట్ డి కుసుమ తన భర్త గుండా అరవింద్ జ్ఞాపకార్థం స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి మాధవి, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్, ఏ పద్మజ, కోణం శ్రీనివాస్, ఏ కవిత, ఎన్ సైదులు, జె మంజుల, సిహెచ్ శంకర్, ఎండి సాదిక్, ఎం జానకి, ఎం సౌమ్య, ఎం తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# రూ.86.5 లక్షలతో ప్రహరీ నిర్మాణం పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త

గోదావరిఖని లోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో రూ.86.5 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు.ఉమేష్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంత విద్యాభివృద్ధికి తను నిరంతర కృషి చేస్తున్నానని, రాబోయే కాలంలో రామగుండం నియోజకవర్గంలో విద్యార్థులకు అవసరమైనటువంటి నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, భవిష్యత్తులో పిజి కళాశాలలో నూతన కోర్సులు ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్, రిజిస్టర్ ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, పరీక్షల నియంత్రణ అధికారి



డాక్టర్ సురేష్ కుమార్, ఇంజనీర్ ప్రకాష్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాకాంత్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, అజయ్ కుమార్, శ్యాం ప్రసాద్, యాదయ్య, రమ్య, సుధా, రవీందర్, శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగస్టు 4 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ అప్డేషన్ ప్రత్యేక క్యాంప్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ఆగస్టు 4 నుంచి 8 వరకు కలెక్టరేట్‌లో ఆధార్ అప్డేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్‌తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్, తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలని అన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్‌తో సహ అటెస్టెడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్ఎస్‌సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్, పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డులో డేట్ ఆఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్, 21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటోతో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలని అన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదని అన్నారు. ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసే ఆధార్ అప్డేట్ క్యాంపును అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోదావరిఖని సీనియర్ సివిల్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చెలికల పద్మజ

గోదావరిఖని, ప్రభాతవార్త



గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జ్, కంఅసిస్టెంట్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా స్థానిక న్యాయవాది చెలికల పద్మజను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. శుక్రవారం కోర్టులో ఎపిపిగా బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం తరపున కోర్టులో కేసులను పద్మజ వాదించనున్నారు. అనంతరం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన చేతుల మీదుగా ఉత్తర్వులు అందు కున్నారు. తన నియామకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, టిపిసిసి సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్‌లకు పద్మజ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎపిపిగా నియమితులైన పద్మను పలువురు అభినందించారు.

# ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త




గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆర్య వైశ్య భవన్‌లో రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 102 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 42 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉండగా ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి బస్సులో తరలించారు. ఆపరేషన్లు ఉచితం చేయించి అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కజాంపురం రాజేందర్, జోన్ చైర్మన్ నార్ల ప్రసాద్, గోదావరిఖని అధ్యక్షులు చంద్రగుప్తా, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి ఎన్.సత్యప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు మూమిడిపల్లి శ్రీధర్, కోడాటి ప్రవీణ్, సందినేని గోపాల్ రావు తదితరులున్నారు.

# గ్రాండ్ ఫైనల్‌లో రెండో బహుమతిని సాధించిన ట్రినిటి

పెద్దపల్లి, ప్రభాతవార్త

బెంగళూరులోని ఐఐఎస్సి, ఐబిఎం బాంబే సంయుక్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక కోడ్‌బాట్ హ్యాకథాన్ 2025 గ్రాండ్ ఫైనల్‌లో దేశవ్యాప్తంగా రెండో బహుమతిని ట్రినిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాల విద్యార్థులు సాధించారు. మొదటి దశలో దేశవ్యాప్తంగా మొత్తం 64 జట్లు పాల్గొనగా, వాటిలో ట్రినిటీ నుండి 14 జట్లు ఎంపికయ్యాయి. చివరి దశకు 6 జట్లు వెళ్ళి, తమ సృజనాత్మకతను, సామాజిక బాధ్యతను చూపుతూ వినూత్న పరిష్కారాలను ప్రతిపాదించాయి. అందులో కోడ్‌టైటాన్ జట్టు సభ్యులు సయ్యద్ మాహి జబీన్, గోదారి వైష్ణవి, రాహుల్ పటేల్ బండారి కలసి ఆటిజం పిల్లలకు ఉపయోగపడే విజువల్ ఫ్రెండ్లీ మెడికేషన్ మేనేజ్‌మెంట్ సిస్టం రూపొందించి దేశంలో రెండో బహుమతిని సాధించి, 50,000/ రూపాయల నగదు బహుమతిని అందుకున్నారు. మిగతా జట్లు కూడా గ్రామీణ రైతులకు తెలుగు వాయిస్ అసిస్టెంట్, ఆరోగ్య కార్యకర్తలకు మల్టీ లింగ్వల్ హెల్త్ పిడబ్ల్యూఏ, ఔషధాలపై అవగాహన కలిగించే షెడ్యూలర్ వంటి పలు వినూత్న ఐడియాలను ప్రతిపాదించి ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి, అకాడమీ డైరెక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, డాక్టర్ సమ్మయ్య విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.



పెద్దపల్లి వార్త

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త



సింగరేణి ఆర్జీ 1లో 2024 సంవత్సరంలో 100 మస్టర్లు కూడా నిండని ఉద్యోగులకు, ఈ సంవత్సరం 50 మస్టర్లు కూడా నిండని గైర్హాజరు ఉద్యోగులకు ఆర్‌సిఓఎ క్లబ్‌లో శుక్రవారం కౌన్సెలింగ్ ఏర్పాటు చేశారు. ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1, జిడికె 2, 2ఎ, జిడికె 11, జిడికె 5 ఓసిపి తదితర గనులు, డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించిన 378 మంది గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ ఏర్పాటు చేయగా, 109 మంది హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఆంజనేయ ప్రసాద్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మద్దీ ఎల్లయ్య, సిఎంఓఎఐ వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ స్రవంతి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒలు హనుమంతరావు, ఫిరోజ్ ఖాన్, గణేష్, నాయకులు రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఈపి ఆపరేటర్ల సమస్యలపై వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త



సింగరేణిలో ఈపి ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ 2 ఓసిపి 3 కృషి భవన్ లో మేనేజర్ భరత్ కుమార్ కు సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. పదోన్నతులు లేక ఆరు సంవత్సరాలుగా ఈపి ఆపరేటర్లు ఇబ్బందుల గురవుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లను బ్యాక్ డేట్ తో ఏరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ వినేష్, శివకుమార్, సంతోష్, తిరుపతి, రాజేందర్ తదితరులు ఉన్నారు.

# మూడవ సారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా తాండ్ర సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శిగా మూడవసారి తాండ్ర సదానందం ఎన్నిక య్యారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరుగు తున్న సిపిఐ జిల్లా 4వ మహాసభల సందర్భంగా ఆయనను జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ అధినాయ కత్వం, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడోసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను స్వీకరించి పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు నూతనంగా ఎన్నికైన తాండ్ర సదానందం శుభాకాంక్షలు తెలియజేశారు.

చొప్పదండి వార్త



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి గ్రామాల్లో గ్రామ ఇంచార్జులు కొట్టె అశోక్, అనుమల్ల సత్యం గ్రామశాఖ అధ్యక్షులు కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దూరదృష్టితో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందు వరసలో ఉంచడమే కాకుండా ప్రత్యేకంగా చొప్పదండి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు అందించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ ఛైర్మన్ మునిగాల



రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి కూకట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ కొత్తూరు శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, కూకట్ల బీరయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కదారి శంకర్, రమణా రెడ్డి, జక్కుల అనిల్ కుమార్, సోమిడి శ్రీనివాస్, కొట్టె చందు, కళ్యాణపు శ్రీనివాస్, జక్కుల జనార్ధన్, బండారి రాజేష్, ఇరుకుల్ల అరుణ్ తదితరులు పాల్గొన్నారు...

# అంగన్వాడీ స్కూల్లో శుక్రవారం సభ బోనాల సంబరాలు



**గంగాధర,ప్రభాత వార్త..** మండలకేంద్రం లోని గర్శకుర్తి అంగన్వాడీ స్కూల్లో శుక్రవారం సభ కార్యక్రమం లో తల్లులకు పౌష్టికహారం, పిల్లల పెరుగుదలకు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు స్థానికంగా దొరికే కూరగాయలు పండ్లు తీసుకోవాలి పిల్లలవయసు పెరిగేకొద్దీ వారి ఆహారమోతాదు పెంచాలని పిల్లల వయసుకు తగిన బరువు ఎత్తు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ని ప్రతి ఇంట్లో పెరటితోట పెంచుకోవాలి అని అవగాహన కల్పించడం జరిగింది అలాగే బోనాల సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి ,తివిలీ జయంతి, ఆశావర్కర్, అంగన్వాడీ టీచర్స్ పద్మ,ఎల్లమ్మ, లక్ష్మి, ఉదయశ్రీ తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

కొండగట్టు ఉత్సవ సమితి చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,**రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించి రైతు సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కొండగట్టు ఆలయ ఉత్సవ సమితి చైర్మన్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో ఆకుల హరికృష్ణ చిరుత రమేష్ ల వ్యవసాయ డ్రోన్ ను ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిందని స్థానిక సంస్థల ఎన్నికలలో చొప్పదండి మండలంలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు రైతన్నలకు రైతు బీమా రైతు భరోసా క్వింటాల్కు 500 బోనస్ కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు మళ్లీ ఆదరిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజాంపురం చందు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్రెడ్డి మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొట్టే చందు హనుమండ్ల సత్యం ముద్దసాని రంగన్న కదారి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునగాల రాజేందర్ మావురం రాములు పురం రాజేశం కునమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ నల్లల అఖిల్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# శుక్రవారం సభ కార్యక్రమం లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజి

**గంగాధర,ప్రభాత వార్త..** గంగాధర మండలంలోని మల్లాపూర్,



నడిమిపల్లి అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం సభ కార్యక్రమని ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ హాజరైనారు.తల్లులనీ శుక్రవారం సభ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లులకు ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని మీ బీపీ ఎంత ఉంది చూసుకోవాలని గర్భిణీలకు మంచి ఆహారం తీసుకోవాలని అలాగే పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని శీతిలీ,లీతిలీ పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అంగన్వాడీ టీచర్లకు తల్లులకు సూచనలు ఇవ్వడం జరిగింది. మహిళలు మీ సమస్యలను ముందుకు వచ్చి స్వేచ్ఛగా ఇలాంటి కార్యక్రమంలో మాట్లాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు పిల్లలకి అన్నప్రాసన బోనాల పండుగ చేయడం జరిగింది ..శ్రీ శిశు సంక్షేమ శాఖలోశాఖలో ఉన్నటువంటి వింగ్స్ గురించి తెలియజేయడం జరిగింది.మహిళా సాధికారత ,వయోవృద్ధులు, వికలాంగులు, సఖ్ఖీ,చైల్డ్ హెల్ప్ లైన్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిడిపిఓ,సూపర్వైజర్ ,మండల్ ఎంపీడీవో, ఎంపీ ఓ, మెడికల్ ఆఫీసర్, పాఠశాల సిబ్బంది ,కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు హెల్త్ సిబ్బంది తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలి

సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** మన రాష్ట్ర దేశ సంస్కృతి సాంప్రదాయాలను భావి తరాలకు అందించే బాధ్యత విద్యార్థులపై ఉంటుందని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు బతుకమ్మ పండుగకు చాలా విశిష్ట గుర్తింపు ఉంటుందని అన్నారు ఈ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు ఇప్పుడు నేర్చుకొని భావి తరాలకు అందించాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్దంగా వస్త్రాలంకరణతో బోనాలను ఎత్తుకొని మన తెలంగాణ సంస్కృతిని నలుదిశల చాటి చెప్పారు అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి అమ్మవారి కృప కరుణ కటాక్షాలకు పాత్రులయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# మద్దుట్లలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరిస్తూ గెలిపించాలని వివరించారు, కార్య క్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు రవి, తిరుపతి రెడ్డి, లచ్చన్న, బక్కన్న, మహిపాల్, శ్యాంసుందర్ ,భూమన్న, సురేష్ ,నరేష్ ,తిరుపతి, భూమన్న పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన

గంగాధర ఎస్ ఐ.వంశీ కృష్ణ

**గంగాధర,ప్రభాతవార్త..** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంగాధర ఎస్సై వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పట్ల వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలను ఆరోగ్యంపై జీవితంపై అవి చూపే ప్రభావం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మడం కొనడం లాంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే విధించే శిక్షలను ఎన్డిపిఎస్ చట్టం గురించి వివరించడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరల పట్ల వాటి బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మొబైల్ ఫోన్ పాస్వర్డ్ బ్యాంకు ఖాతాల ఓటీపీల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు

# తోటి మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన మిత్ర బృందం

**మల్యాల, ప్రభాతవార్త,**తోటి మిత్రుడు జీవనోపాధికై తల్లిదండ్రులను సొంత ఊరుని విడిచి ,పోలాండ్ దేశం వెళ్ళగా, అక్కడ గత మే నెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్యాల మండల కేంద్రానికి చెందిన పొన్నం మనోజ్ గౌడ్ ( 29) ప్రమాదంలో మృతిచెందగా,ఆయన మరణాన్ని మర్చి పోకుండా తన తోటి స్నేహితునికి కుటుంబానికి తోడునీడగా కాకుండా తమ కర్తవంగా భావించి మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆసరాగా తమ వంతు బాధ్యత నిర్వహించారు, ఈ మేరకు మల్యాల కు చెందిన దొంతర వేణి శేఖర్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు ఆసరాగా నిలిచేందుకు తన వంతు కృషి చేశారు, ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ఆర్థిక



సహాయం అందించెందుకు పోలండ్ లో,ఉన్న తెలంగాణ యూరప్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గడుగు నరసయ్య, సాగర్ ,రాయవేని అశోక్ ,గడుగు రమేష్, ఆకుల శ్రీనివాస్ ,మల్యాల సుమన్ తదితరులు,రూ,, ఒక లక్ష 56, 820 రూపాయలను సేకరించి, మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు, కార్యక్రమంలో బల్లెల చెందిన సామాజిక కార్యకర్త, దొంతరవెని శేఖర్ ,గంగాధర్ ,గొడుగు అలంకార్, ఆకుల సుమలత, వంగలి శ్రీనివాస్, గణేష్, గడువు రవి,ధర్మేందర్, నరేష్ ,ప్రశాంత్, రాజు, కిషన్ చరణ్, సుమన్ , దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల కీలక పాత్ర

◆సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయం

◆రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

చందుర్తి జూలై18: ప్రభాతవార్త



నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలకంగా దోహదపడతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు.చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన 9 సీసీ కెమెరాలను,పోలీస్ అధికారులు, మాజీ ప్రజాప్రదినిధులతో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బీ.గితే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనియమన్నారు. స్వీయ రక్షణ కోసం మండలంలో మిగిలిన గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు పిలుపునిచ్చారు.సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని,సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందన్నారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయన్నారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని,పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీస్ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీస్ వారికి అందించాలన్నారు. ప్రజలు యువకులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామంలో సిసి కెమెరా ఏర్పాటుకు ముందుకు పట్టిన వారిని అభినందించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్,మాజీ సర్పంచులు అంబిరీ కల్పన నరేష్, కొమ్ము రమేష్ నాయకులు ముకుంద రెడ్డి, దేవరాజు, రఘుపతి,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.గోవిందరాజుల స్వామి దర్శించుకున్న జిల్లా ఎస్పీ చందుర్తి మండలం సనుగుల గ్రామ శివారులోని గుట్టపై గల శ్రీ గోవిందరాజుల స్వామినీ శుక్రవారం జిల్లా ఎస్పీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయన వెంట సీ.ఐ వెంకటేశ్వర్లు,ఎస్సై రమేష్ మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సింగిల్ విండో మాటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి, నాయకులు ఎగోలోపు శ్రీనివాస్,మ్యాకల గణేష్, గంట మల్లేశం, బోల్లిపెల్లి చిరంజీవి, రామిని సాయి , సురేందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజి బిజి గా నాగం.!

◆ గ్రామాల్లో పర్యటిస్తున్న మాజీ జడ్పిటీసి

◆ గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి

◆కుల సంఘాలు, నాయకులను కలుస్తున్నా నాయకుడు

◆చేసిన అభివృద్ధి పనులతోనే ప్రజల్లోకి

చందుర్తి జూలై18: ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలు సమిపిస్తున్న వేళా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. అందులో భాగంగానే మండలంలో తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ గ్రామాల్లో పర్యటిస్తున్నారు, ప్రతిరోజు కొన్ని గ్రామాలను ఎంచుకొని ముఖ్య కార్యకర్తలు, కుల పెద్దలను కలిసి ముచ్చటస్తున్నారు. శుక్రవారం నాగం కుమార్ కిష్టం పేట, సనుగుల, లింగంపేట, రాం రావు పల్లె గ్రామాల్లో పర్యటించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పలువురుని పరామర్శించారు. అలాగే గ్రామ కూడలిలో చాయ్ హోటల్లో పలువురుతో టీ తాగుతూ మంచి చెడు తెలుసుకున్నారు, స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మళ్లీ జెడ్పిటిసి గా పోటీ చేయాలంటూ నాగం కుమార్ ను పలువురు కోరారు, నాగం కుమార్ 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా, యువజన కాంగ్రెస్



నియోజకవర్గ అధ్యక్షులుగా పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు, ఎంతోమంది పార్టీలు మారినప్పటికీ నాగం కుమార్ మాత్రం కాంగ్రెస్ పార్టీ జెండాను వీడలేదు, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా జిల్లాలో ఏకైక కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసిగా గెలుపొందారు. ఐదు సంవత్సరాలు జడ్పిటిసిగా పనిచేసే చందుర్తి మండలం లో వివాదాలకు, అవినీతికి తావు లేకుండా పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించి తనకంటూ ఒక ముద్ర వేసుకున్నాడు. ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్రస్థాయిలో మంచి నామినేటెడ్ పోస్ట్ వస్తుందని భావించినప్పటికీ పోస్టుకు ఆలస్యం కావడంతో మళ్లీ జెడ్పిటిసి గా పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకే నడుచుకుంటానని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాగం కుమార్ భరోసానిస్తున్నారు. ఇది ఏమైనా నాగం కుమార్ గ్రామాల్లో బిజీబిజీగా గడుపుతున్నారు.

## నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బోనాల పండుగ

చందుర్తి జులై 18 ప్రభాతవార్త

చందుర్తి మండలం మమత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం పోచమ్మ బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. ఆషాడం మాసం బోనాల ఉత్సవాలలో పాఠశాల విద్యార్థులు వివిధ వేషాధారణలలో బోనాలు నెత్తిన పెట్టి పోతరాజుల విన్యాసాలతో గ్రామంలోని ప్రధాన కోడల వెంట పోచమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. పల్లె సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి పాఠశాలలో అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ డిగ్రీ పొందిన తుంగూరు వాసి.

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన వాస్తవ్యులు దోసరపు బుచ్చన్న ప్రమీల వారి చిన్న కుమారుడు అయిన డా. దోసారపు విజయ్‌కుమార్‌కి తెలంగాణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ డిగ్రీ లభించింది. ఇటీవల నిర్వహించిన స్నాత్తకోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ గౌరవాన్ని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారి చేతుల మీదుగా స్వీకరించారు. తుంగూరు గ్రామానికి చెందిన దోసరపు బుచ్చన్న ప్రమీల ల చిన్న కుమారుడు డా. దోసరపు విజయ్‌కుమార్ ప్రొఫెసర్ వాసం చంద్రశేఖర్ గారి మార్గదర్శకత్వంలో "బయోమాస్ ఆధారిత ప్లాట్‌ఫాం అణువులను విలువ కలిగిన ఉత్పత్తులుగా మార్పు చేసే ప్రక్రియకు ప్రభావవంతమైన హెటరోజీనియస్ కటాలిస్టుల రూపకల్పన" అనే అంశంపై తన పరిశోధనను విజయవంతంగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పొందిన విజయ్ కుమార్ ని తుంగూరు గ్రామస్తులు బీర్పూర్ మండల ప్రజలు అభినందనలతో ముంచేత్తారు.

# వేములవాడ వార్త



## సెరికల్చర్ అభివృద్ధిపై రైతులకు అవగాహన

చందుర్తి జూలై18: ప్రభాతవార్త



మేరా రేషమ్ మేరా అభియాన్2025 కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో సెరికల్చర్ సెంట్రల్ సిల్క్ బోర్డు, భారత ప్రభుత్వం, టెక్స్ టైల్స్ మంత్రిత్వ శాఖాధి కారులు, శాస్త్రవేత్తలు బేస్ లైన్ సర్వే చేశారని జిల్లా సెరికల్చర్ అధికారి జగన్ రావు తెలిపారు .చందుర్తి మండలం కిష్టం పేట, జోగాపూర్, మల్యాల, లింగంపేట గ్రామాల్లో శుక్రవారం పర్యటిం చారు. సెరికల్చర్ రైతులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీఎస్బీసీఎస్ఆర్టీఐ జిల్లా నోడల్ అధికారి శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జున్, శాస్త్ర వేత్తలు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## నేడు నూతన రేషన్ కార్డుల పంపిణీ

చందుర్తి జులై 18 ప్రభాత వార్త



చందుర్తి మండల కేంద్రంలో శనివారం మధ్యా హ్నాం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చందుర్తి తాహా సిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక పురగిరి క్షత్రియ పేరక సంఘ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతనంగా మంజూరైన, కొత్తగా పేర్లు నమోదు అయిన 2000 పైగా రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు, నూతనంగా రేషన్ కార్డు వచ్చిన వారు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసిల్దార్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## వికలాంగుల మహాగర్జన సన్నాహక సదస్సు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం వికలాంగుల మహాగర్జన సన్నాహ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ పి జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ శోభారాణి మాట్లాడుతూజూలై 27న వికలాంగుల వృద్ధుల వితంతువుల , బీడీ కార్మికులు ఆసరా పెన్షన్లు తీసుకుంటున్న వారందరూ చలో రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. వికలాంగులు. వృద్ధులను కలిసి మాట్లాడడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్ పెంచుతామని అలాగే ఇతర చేయూత పెన్షన్ దారులకు రూ. 4 వేలు ఇస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఇంతవరకు 19 నెలలు అయిపోతున్న ఇప్పటివరకు పెన్షన్ పెంచలేదని, పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు ఆసరా పెన్షన్లు పెంచే వరకు పోరాటం ఆగదని, ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరు ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ, వికలాంగుల రాష్ట్ర నాయకులు పురుషోత్తం రవన్న,చందుర్తి మండల వికలాంగుల మండల కన్వీనర్ గుడిసె రాజయ్య,కాదాసు నడిపి నరసయ్య,కడాల సురేష్, సింగారపు బాబు, రాచకొండ స్వామి, పోగుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు ప్రారంభం

.మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మెట్టుపల్లి పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలను జగిత్యాల జిల్లా స్థాయి అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలను కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ఘనంగా పోటీలను ప్రారంభించినారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ప్రతిష్ట పెంచేది క్రీడాకారులను క్రీడల వల్ల దేశం పేరు గ్రామం పేరు తల్లిదండ్రుల ప్రతిష్ట పెరుగుతుందని ప్రతి ఒక్కరూ క్రీడాకారులుగా రాణించడానికి తల్లి తండ్రుల ప్రోత్సహించాలని ఈ సందర్భంగా కోరారు. మానసిక పరిప కృత బావొ ద్వేగా స్థిరత్వం పై క్రీడల వల్లే సాధ్యం విద్యార్థినీ విద్యార్థులు చదువులో మానసిక ఒత్తిడి సమస్యను జయించాలంటే అది కేవలం



క్రీడలతోనే సాధ్యం అవుతుందని యువతి యువకులు నిరంతరం క్రీడలపై దృష్టి సారించాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడుతుందని గెలుపు ఓటములతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో 980 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆగస్టు మూడు, నాలుగు తేదీలలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో మన జగిత్యాల జిల్లా టీం 40 మంది బాలబాలికలు పాల్గొంటారని తెలిపారు 100 మీటర్ల రన్నింగ్ 200 మీటర్ల 5000 వాక్ మీటర్స్ మరియు లాంగ్ జంపు షాట్ పూట్ బాలబాలికలు యువతీ యువకులకు100 మీటర్ల పరుగు పందెం మరియు 400 మీటర్ల పరుగు పందెం ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు యం. కార్తీక్, యం.ప్రశాంత్, వేణు, అథ్లెటిక్ సంఘం ఉపాధ్యక్షులు గజల్ రామ్ దాస్, అంజయ్య ఆల్ రౌండ్ గంగాధర్, ప్రముఖ వైద్యులు గద్దం రమేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు జెట్టిలింగం, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదకు గూడుకు కల్పించేందుకే ఇందిరమ్మ ఇల్లు

## ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రతి పేదకు గూడుకు కల్పించేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి, కనగర్తి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి, స్థానిక నాయకులతో కలిసి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల



ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని, ప్రతి గ్రామంలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని, అందులో భాగంగా కాపులపల్లి, కనగర్తి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు, అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామని అన్నారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం, శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టియూఎఫ్ఐడిసి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్ల పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ బీర్పూర్ వన మహోత్సవం

...బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పి.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అతి ముఖ్యమైన కార్యక్రమం వన మహోత్సవం లో భాగంగా పాఠశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలు బొప్పాయి, జామ మొక్కలు, పూల మొక్కలు గులాబీ, మల్లె ,మందారం, గడ్డి గులాబీ, బంతి మొక్కలు,నిమ్మ , మునగ మరియు షోకేస్ మొక్కలను పాఠశాల ఆవరణలో విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల సమక్షంలో "ఏక్ పెడ్ మాకే నామ్"నిర్వహించడం జరిగిందనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ వన మహోత్సవంలో మొత్తం 75 రకాల మొక్కలను ఆర్కే నర్సరీ జగిత్యాల నుండి కొనుగోలు చేసి నాటడం జరిగిందనీ, ఈ మొక్కలను సంరక్షి ంచడానికి ట్రీ గార్డులను కొనుగోలు చేసి ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెట్లు భూమి పైన మానవులు ,జంతువులు ,పక్షులు , ప్రాణ కోటి మనుగడకు పర్యావరణ పరిరక్షణకు చెట్లు మూలాధారం కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచాలి చెట్లు



ఉపయోగాలు గురించి విద్యార్థులకు అవగాహన చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు "ఏకో క్లబ్" కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి. స్వరూప, బి. లలిత, బి, మోనిక మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు

# బిఆర్ఎస్ కార్యకర్తలుస్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంసిద్ధం కావాలని మాజీ శాసనస భ్యులు సుంకర శంకర్ అన్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాలలోని కళ్యాణ మండపంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా పాటుపడాలని అన్నారు. గత ప్రభుత్వ బిఆర్ఎస్ పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వార్డు మెంబర్ నుండి ఎంపీపీ, జడ్పీటిసి వరకు బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించే విధంగా పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని రవిశంకర్ అన్నారు. ఇట్టి సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి, సర్పంచ్ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షులు కృష్ణారావు, మాజీ సర్పంచ్ లు గరిగంటి మల్లేశం, పిల్లి మల్లేశం, ఎగుర్ల తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామాల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# బొక్కల వాగు ప్రహరీ గోడకు రైలింగ్ ఏర్పాటు చేయాలి



మంథని ప్రభాతవార్త

బొక్కల వాగు ప్రహరీ గోడ నిర్మించిన అనంతరం ఇరిగేషన్ అధికారులు ఏర్పాటు చేయకపోవడం ఇద్దరు యువకులు పొరపాటున వాళ్లు పై కూర్చుని అదుపుతప్పి పడిపోవడం జరిగిందని, వెంటనే అధికారులు స్పందించి ప్రహరీ గోడకు రైలింగ్ ఏర్పాటు చేయాలని మంథని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు బొక్కల వాగు ప్రహరీ గోడను పర్యవేక్షి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి రైలింగ్ నిర్మాణం చేపట్టాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్, అశోక్, తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ జిల్లా కౌన్సెల్ సభ్యులుగా బాపురెడ్డి ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



పెద్దపల్లి లోని ఎన్ఎస్ గార్డెన్లో గురువారం జరిగిన సిపిఐ జిల్లా నాల్గవ మహాసభల్లో ముత్తారం మండల శాఖ నాయకులు పాల్గొన్నారు. ముత్తారం మండల కార్యదర్శి బాపురెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎన్నిక య్యారని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ తెలిపారు. గోవర్ధన్ మాట్లాడుతూ ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు, కార్మికులు, రైతులకు చెందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిపిఐ మండల సమితి ద్వారా కృషి చేస్తామని తెలిపారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలో ఉన్న పేద ప్రజలకు స్వంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ మహాసభలో గాదె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ శిక్షణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

హెవీ గూడ్స్ వెహికల్ (హెచ్‌జివి) డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉచితంగా వోల్వో డంప్ ట్రక్ శిక్షణ సింగరేణి యాజమాన్యం ద్వారా ఇవ్వనున్నట్లు ఆర్జీ 1 అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్‌జివి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, డ్రైవింగ్‌లో మూడేళ్ళ అనుభవం, ఎస్ఎస్‌సి విద్యార్హత కలిగిన యువకులు అర్హులని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా 60 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 నుంచి ఆగస్టు 9 వరకు ఆర్జీ 1లోని జివిటిసిలో ప్రాథమిక శిక్షణ, ఆగస్టు 11 నుంచి 23వ తేదీ వరకు ఆర్జీ 1 ఏరియాలో ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల గోదావరిఖని, పరిసర ప్రాంత నిరుద్యోగ యువకులు ఈ నెల 20లోపు ఆర్జీ 1 జివిటిసిలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# సాగునీటి విషయంలో ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తుంది

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి,ప్రభాతవార్త



గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతుల సంక్షేమం కోసం చెరువులను నింపే కార్యక్రమం చేపట్టగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిరక్ష ్యం వహిస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. ధర్మపురి శివారులోని అక్కపెల్లి చెరువును శుక్రవారం టిఆర్ఎస్ నాయ కులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేసీఆర్ సహకారంతో తొమ్మిది గ్రామాల్లోని 6, ఎకరాలకు శాశ్వతంగా నీళ్లు అందించే ఉద్దేశంతో లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ .72.10 కోట్లు మంజూరు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అదే సమయంలో పనులు సైతం ప్రారంభించామని, గోదావరి నుండి నీటిని లిఫ్ట్ చేసి చెరువులలోకి పంపిస్తే వర్షాభావం సమయంలో అట్టి నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం అక్కపెల్లి చెరువులో నీరు లేక చెరువు అడుగంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లెఫ్ట్ కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్, రెండు స్టార్టర్లు చెడిపోయాయని రైతులు తెలపడంతో వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి లిఫ్ట్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, సంగి సత్యమ్మ, అయ్యోరి రాజేష్, సొల్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అనారోగ్యం, ఇతర కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన ఏనుగు లక్షి ్మ,ఆత్మకూరు గ్రామానికి చెందిన దీకొండ బాలయ్య అనారోగ్యం ఇతర కారణాలతో మృతిచెందగా శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెవులమద్ది రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.వెంట బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, మాజీ ఏఎంసి చైర్మన్ కాంపల్లి



హనుమన్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ గందే వెంకట మాధవరావు,మాజీ సర్పంచులు నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్,ఎరవేని రమేష్, యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, నాయకులు ఓరుగంటి అశోక్ రావు, కనుకుట్ల పెద్ద లింగ రెడ్డి,ఆవారి చందు, బోయపోతూ అనిత,సామల వీరస్వామి, కోమల జలంధర్, కలకోట సత్యం, భోజనపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కు బిఆర్ఎస్ పార్టీ ఇన్ఛార్జిగా నియమితులైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను గొల్లపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలం పోలీస్ స్టేషన్ ను శుక్రవారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ మేకల భీమ్ రావు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతా లను, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పలు సమస్యల పట్ల పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరు పై అడిషనల్ డీసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు సిఐ. సంజీవ్, ఎస్సై స్వాతి, సిబ్బంది పాల్గొన్నారు.

.

## బాధిత కుటుంబానికి అండగా గ్రామస్తులు

గొల్లపెల్లి, ప్రభాతవార్త :



కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి ఆర్థిక సహకారం అం దించి అండగా నిలిచారు రాఘవపట్నం గ్రామ ప్ర జలు.గ్రామానికి చెందిన ఒడ్నాల మల్లేశం ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి గ్రామ ప్రజలు కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహకారం అందించారు. గ్రామ ప్రజలు అందించిన 52 వేల రూపాయలను శుక్రవారం రోజున కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో వోడ్నాల అంజయ్య మాజీ ఉప సర్పంచ్, కొలకాని జలందర్ ,వెంగలదాస్ మల్లేశం ,సింగిరెడ్డి మోహన్ రెడ్డి ,కాళ్ళ రమేష్ ,అంకం గణేష్,కుంబాల లక్ష్మా రెడ్డి, కొలిపాక పెద్ద నారాయణ, కొలిపాక రత్నాకర్, కొలిపాక అనిల్, ఆడెపు భూమయ్య, ఎనగందుల మురళి అంకం లక్షి ్మరాజం పాల్గొన్నారు.

## పశువైద్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డివిహెచ్ఓ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక పశు వైద్య కేంద్రంతో పాటు పొలాస పశువైద్య ఉప కేంద్రాన్ని తక్కలపల్లి పశువైద్య ఉపకేంద్రాన్ని జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి కోటి చింతల వేణుగోపాలరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో హాజరు పట్టికతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు అనంతరం మందులను తనిఖీ చేశారు పొలాస పశువైద్య ఉపకేంద్రం ఆవరణలో శుభ్రత పాటించడంతో సంతృప్తి చెందారు తక్కలపల్లి పశు వైద్య ఉపకేంద్రంలో అపరిశుభ్రతోపాటు పశువులకు వాడే మందులు కాలం చెల్లినటువంటి మందులు చెల్లాచెదురుగా పడి ఉండడం లైవ్ స్టాక్ అసిస్టెంట్ గంగాధర్ అందుబాటులో లేకపోవడంతో స్థానిక సబార్డినేట్ గంగయ్యను తీవ్రంగా మందలించారు అనంతరం కల్లెడ ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి ఆఫీస్ సబార్డినేట్ రాజు పశు వైద్యశాల ఆవరణ గదులు అపరిశుభ్రంగా ఉంచుటవలన ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు అందజేస్తూ తనిఖీలు నిర్వహించారు ఆయనతోపాటు స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత రాజు గంగయ్య తదితరులు ఉన్నారు

# ధర్మపురి వార్త



## క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలన

**రైతులకు తగు సూచనలు చేసిన జిల్లా వ్యవసాయ అధికారి**

ఎండపల్లి,ప్రభాతవార్త



మండలంలో క్షేత్రస్థాయిలో పలు రకాల పంటలను జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ పరిశీలించారు, అందులో భాగంగా అంబారిపేటలో ఆయిల్ ఫామ్ సాగు, మొక్కజొన్న వరి నారును పరిశీలించారు.అంబారిపేట గ్రామంలో తాటికొండ వెంకటేశ్వర్ రావు ఆయిల్ పామ్ తోట పరిశీలించి అనంతరం రైతులకు అంతర పంటల సాగు గురించి,వరి లో వేదజల్లుడు పద్ధతి గురించి అవగాహన కల్పించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, మోనిక లావణ్య ,రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి పట్టణంలోని న్యూ హరిజనవాడ లోగల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దామెర రాం సుధాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏదైనా కొంత సాయం అందించాలని భావించి ఇట్టి బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బిజెపి నాయకులు గాజు భాస్కర్, తిరుమందాస్ సత్యనారాయణ, బెజ్జారపు లవన్, ఓరుగంటి చంద్రశేఖర్, బండారి లక్ష ్మణ్, పల్లెర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ను సన్మానించిన మండల బారాస నాయకులు

ఎండపల్లి,ప్రభాతవార్త

భారాస పార్టీ అనుబంధంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కోసం పార్టీ తరఫున ఇన్ఛార్జిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు ఈ సందర్భంగా మండలానికి విచ్చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు మండల బారాస నాయకులు ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఆపరేషన్ హుజూరాబాద్..

◆ అట్టడుగుతున్న బిజెపి అంతర్గత పోరు..

◆ నియోజకవర్గ కన్వీనర్ పదవికి, బిజెపి పార్టీకి గౌతమ్‌రెడ్డి రాజీనమా..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**




ఇట్లు
మాడ గౌతంరెడ్డి
హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్
8639612426

భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇక్కడ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ప్రశాంత వాతవారణంలో జీవించాలన్న భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో దేశంలోని పలు రాష్ట్రాలలో దేశ అంతర్గత భద్రతకు 50ఏళ్లుగా ముప్పు వాటిల్లుతుందని దేశంలో విప్లవ గ్రూప్‌లు, మావోయిస్టు పార్టీలాంటి పార్టీలు ఉండకూడదన్న సంకల్పంతో రెండు సంవత్సరాల క్రితమే ఆపరేషన్ కగార్ పేరుతో దక్షణ భారతంలోని చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భద్రత బలగాలతో ఏరివేత కార్యక్రమం చేపట్టడంతో అపరేషన్ కగార్ అనుకున్న లక్ష్యాలను సాధించుకుంటూ ముందుకు వెళ్తుంది. ఈ తరుణంలోనే దేశంలోని భద్రతను దెబ్బతిస్తూ కాశ్మీర్ ప్రాంతంలోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు అమాయక భారత ప్రజలను కాల్చి చంపడంతో భారత ప్రభుత్వం ప్రపంచ దేశాలు ఉలిక్కి పడేవిధంగా రాత్రికే రాత్రే అపరేషన్ సిందూర్ చేపట్టి పక్క దేశాన్ని గడగడలాడించింది. ఈ ఆపరేషన్‌లు బాగానే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా కుంపటిలా పొగచూరిన బిజెపి పార్టీ వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. 20రోజుల వ్యవధిలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ బిజెపి పార్టీ శ్రేణులు హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక, జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రోటోకాల్ విస్మరించకుండా బిఆర్‌ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌లు కలిసి ప్రారంబోత్సవాలు చేసారు. అనాటి నుండి నియోజకవర్గంలో ఇద్దరు నేతల కలయికపై నియోజకవర్గ రాజకీయ పార్టీల నేతలు గుసగుసలాడారు. అయిన ఎవరు పట్టించుకోలేదు. ఇంతలోనే కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో 20వేల సైకిళ్లను టెన్త్ చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగానే గురువారం హుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాల టెన్త్ విద్యార్థులకు 1100 పైచిలుకు సైకిళ్లను పంపిణీ చేసారు. ఈ పంపిణీ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గంలోని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు, బిజెపి నేత ఈటల రాజేందర్ వర్గానికి చెందిన కొందరి నేతలకు ఎలాంటి ఆహ్వానం లేదని, ప్రత్యేక్షంగా, పరోక్షంగా వారిని పిలువలేదని పలుచోట్ల ఈటల రాజేందర్ అనుమాయులు రహస్య సమావేశాలు నిర్వహించినట్లు ప్రచారాలు జరిగాయి. అయినప్పటికి దీనిపై ఎక్కడ నిరసన కార్యక్రమాలు జరగలేదు. సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ముగిసిన తర్వాత గురువారం రాత్రి హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్ అనుమాయులను గుర్తించి చిన్న చూపు చూస్తున్నారని ఏ విషయంలోను ప్రాదాన్యత ఇవ్వడం లేదని, అనిచివేయడానికి, అనగదొక్కడానికి చూస్తున్నారని వారు ఆవేదన చెందిన కన్వీనర్ గౌతం రెడ్డి తన కన్వీనర్ పదవికి, బిజెపి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన లేఖను పార్టీ జిల్లా అధిష్టానానికి పంపించారు. దీనితో ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో ఆపరేషన్ హుజురాబాద్ ప్రారంభమైంది. మాడ గౌతం రెడ్డి భారతీయ జనతా పార్టీలో క్రీయశీల కార్యకర్తగా నియోజకవర్గ కన్వీనర్‌గా నేతల సహాకారం, కార్యకర్తల సహాకారంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నియోజకవర్గంలో ఈటల రాజేందర్ వర్గానికి ఒక పథకం ప్రకారంగా అనిచివేస్తున్నారని బిజెపిలో ఈటల రాజేందర్ వర్గంగా కొనసాగుతున్న వందలాది మంది ఐదు మండలాల నేతలు గగ్గొలు పెడుతున్నారు. 15రోజుల క్రితం నియోజకవర్గంలో బిజెపి శ్రేణుల్లో ఈటల రాజేందర్ వర్గానికి రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి బిఫాంలు రావంటా..? మొత్తం నియోజకవర్గంలో బండి సంజయ్ సంతకం పెట్టిన వారికే భిఫాంలు వస్తాయన్న పుకార్లు నియోజకవర్గంలో షికార్లు చేసాయి.



దీనితో కొంత మంది హైద్రాబాద్‌లో ఉన్న ఈటల రాజేందర్‌కు ఫోన్‌లు చేయగా, మరికొంత మంది బిజెపి పార్టీ శ్రేణులు నియోజకవర్గంలో ఉన్న బిజెపి బండి సంజయ్ వర్గంగా ముద్రపడ్డ నేతలతో కలిసి కరీంనగర్‌కు బారులు తీరారు. ఇంతకి నియోజకవర్గంలో ఏం జరుగుతుంది అన్న విషయం ఎవరికి ఏం తోచకపోవడంతో మరికొంత మంది ఏకంగా హైద్రాబాద్‌లోని షామిర్పేట్‌కు వెళ్లి వారి గోడు వెళ్లబోసుకున్నట్లు హుజురాబాద్ ప్రాంతంలో వంతతులు వెల్లడయ్యాయి. ఇంతలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరగడం, ఆ కార్యక్రమానికి ఈటల రాజేందర్ వర్గంగా ముద్రపడ్డ కొందరు నేతలను ఆహ్వానించకపోవడం సైకిల్ పంపిణీ చేసిన రోజు రాత్రే నియోజకవర్గ ఇంచార్జి గౌతం రెడ్డి రాజీనామా చేయడంతో ఒక్కసారిగా ఆపరేషన్ హుజురాబాద్ అమలు జరుగుతుందన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో శుక్రవారం ఉదయం వీణవంక, హుజురాబాద్ మండల కేంద్రాలలో ఈటల రాజేందర్ వర్గంగా చెప్పుకుంటున్న పలువురు నేతలు రహస్య సమావేశం నిర్వహించుకోగా, జమ్మికుంటలో సాయంత్రం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వర్గంగా చెప్పుకుంటున్న నేతలు సమావేశం అయినట్లు తెలిసింది. దీనితో నియోజకవర్గంలో బిజెపి పార్టీలో నిజంగానే అంతర్గత పోరు ఉందని గ్రూప్ తగదాలు ఉన్నాయని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

## ◆నేడు షామిర్పేట్‌కు... 150 వాహనాలలో ఈటల శ్రేణులు

హుజురాబాద్ నియోజకవర్గంలో గత కొంత కాలంగా బిజెపి పార్టీలో ఈటల అనుచరులుగా ముద్రపడ్డ వారందరిని చిన్నచూపు చూస్తున్నారని సభలకు, సమావేశాలకు పిలువడంలేదని, ముచ్చటించిన నాయకులు లేరని, మేము నిరాదరణకు గురవుతున్నామని, ఇంత కాలంగా రగిలిపోయిన ఈటలవర్గం బిజెపి శ్రేణులు వాడిగా, వేడిగా సమావేశాలు నిర్వహించుకుని సుమారు 150వాహానాలలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి శనివారం ఉదయం హైద్రాబాద్‌లోని షామిర్పేట్‌లో ఉన్న ఈటల రాజేందర్ వద్దకు వెళ్తున్నట్లు పలువురు బిజెపి పార్టీ శ్రేణులు ప్రభాతవార్తకు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు ఒక్కసారిగా బయటకు పొక్కడంతో నియోజకవర్గంలో బిజెపి పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయినట్లు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

## ◆బిజెపిలో గ్రూపులు లేవు.. ◆జిల్లా అధ్యక్షుడు గంగాడి..



భారతీయ జనతా పార్టీలో గ్రూపులు అనే ప్రసక్తేలేదని, బిజెపిలో గ్రూపులు ఉండవని, గ్రూప్‌ల సంస్కారం కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలో ఉంటాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసుకున్న బిజెపి నేతల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హజరైయ్యారు. వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో ఉండవన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కార్యకర్తగా జెండా కింద పనిచేస్తారన్నారు. పార్టీ భావాజాలానికి అనుగుణంగా నడిచే కార్యకర్తలకే బిజెపిలో భవిష్యత్తు ఉంటుందన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసిన వారికి పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవన్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా కార్యదర్శులు నర్సింహరావు, బింగి కర్ణాకర్, ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జీడి మల్లేష్, తూర్పాటి రాజు, కొలకాని రాజులతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళ బిజెపి నేతలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

◆ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 16 నెలల కాలంలోనే రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామని 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా తొమ్మిది రోజుల్లో 9000 కోట్ల రూపాయల రైతు భరోసానిధులు రైతులకు పెట్టుబడి సహాయం కింద అందించామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్‌ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులు అందిస్తున్నారని, ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుందని చొప్పదండి నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని ప్రతి ప్రాదేశిక నియోజకవర్గంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని గత బిఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గత పది ఏళ్లలో పూర్తిగా నాశనం చేసిందని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రాష్ట్రం ఆర్థిక పురోగతి సాధిస్తుందని రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలలో వస్తున్న ఆదరణ ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని రాబోవు రోజుల్లో ప్రజలే ప్రతిపక్షాలకు బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగారావు, మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు స్వామి, ప్రసాద్, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం సభ

◆ కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

శుక్రవారం సభ వేదికగా మహిళలకు కావలసిన అన్ని రకాల సహాయం, సమాచారం ఇస్తున్నామని, వారి సమస్యకు పరిష్కార మార్గం చూపుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు వారికి ఉన్న సదుపాయాలు, సౌకర్యాలను అధికారులు తెలియజేస్తారని అన్నారు. మహిళలకు ఉన్న ప్రభుత్వ పథకాల గురించి కూడా విషయాలను ఇక్కడ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు శుక్రవారం సభలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తారని పేర్కొన్నారు. ప్రతి నెలా బిపి, షుగర్ మాత్రలు అవసరమయ్యేవారు శుక్రవారం సభలో ఏర్పాటు చేసే మెడికల్ క్యాంపులో ఉచితంగా పొందవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 40 రకాల పరీక్షలను ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. అనంతరం అంగన్వాడి చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్, పలకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీఎంహెచ్ఓ సుధా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత, అధికారులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ అదనపు పనులకు భూమి పూజ.

.తంగళ్ళపల్లి ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం అదనపు పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ భవనాన్ని నాణ్యతతో నిర్మించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాల నరసింగం గౌడ్,స్థానిక మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల పరశురాములు,ఆరెపల్లి బాలు,మాజీ ఎంపిటిసి రాగుల రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,గుగ్గిళ్ళ శ్రీకాంత్,కొత్త రవీందర్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,చుక్క శేఖర్,బాలసాని శ్రీనివాస్,భరత్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారంలోనూ రాణించాలి

ఎల్లారెడ్డిపేట ,జులై 18 ప్రభాతవార్త



మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎల్లారెడ్డిపేటలో చైతన్య గ్రామైక్య సంఘం, కోరుట్లపేటలో భాగ్య శ్రీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు రైతులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల కోసం బస్ సౌఖర్యం



ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రయాణికుల సౌఖర్యం కోసం రాష్ట్ర రవాణా సంస్థ శుక్రవారం బస్ ను ఏర్పాటు చేశారు.హుస్నాబాద్ డిపోకు చెందిన బస్ అక్కడి నుండి బెజ్జంకి, రేపాక, ఇల్లంతకుంట మీదుగా వేములవాడ వరకు చేరుకుంటుంది.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపలి సత్యనారాయణ చొరవతో బస్ ను ఏర్పాటు చేశారు.మండలములోని రేపాక గ్రామస్తులు మల్లేశం,ఆనందరెడ్డి, రాం లింగారెడ్డి,సీత మల్లయ్య,బాబు, లింగంపల్లి శేఖర్ లు శుక్రవారం స్వాగతం పలికారు.బస్ సౌఖర్యం కోసం కృషి చేసిన మాజీ ఎంపీపీ రమణారెడ్డికి, మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## వైద్య సేవలు అందించడం అభినందనీయం

గంభీరావుపేట, ప్రభాతవార్త:




మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమని మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించడానికి నూతనంగా ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. రామాలయ ఆవరణలో బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించి కార్పొరేట్ స్థాయిలో ప్రతిమ ఆసుపత్రి వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. 2009లో ఇక్కడ సరైన వైద్య సదుపాయం లేక ప్రాంత ప్రజలు ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట తదితర ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లేవారన్నారు. నేడు కార్పొరేట్ స్థాయిలో ప్రాంత ప్రజలను బస్సు సౌకర్యం ద్వారా తీసుకెళ్లి ప్రతిమ ఆసుపత్రి వారు వైద్య సేవలు అందించడం ప్రాంత ప్రజలు అదృష్టంగా భావించాలన్నారు. ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ప్రతిమ ఆసుపత్రి నిర్వాహకులు, సిబ్బందికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్, బిఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పాపా గారి వెంకట స్వామి గౌడ్, చంద్రమ్మ ట్రస్ట్ సభ్యుడు వెన్ను బాల్ శంకర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## వికాస్ డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

వికాస్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. కళాశాల కి చెందిన 120 మందికి పైగా విద్యార్థులు జాబ్ మేళాలో పాల్గొన్నారు . మొదటి రౌండ్ ఇంటర్వ్యూ నిర్వహించగా 80 మంది కి తదుపరి రౌండ్ ఆన్లైన్ లో ఉంటుందని, ఈ రౌండ్ లో సెలెక్ట్ అయిన వారు జాబ్ పొందుతారని ఇంటర్వ్యూ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు.ఇట్టి క్యాంపస్ డ్రైవ్ లో పాల్గొనిన విద్యార్థులందరికీ కళాశాల కరస్పాండెంట్ గుగ్గిల జగన్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు

## టెక్స్ టైల్ పార్క్ కార్మికులకు నష్టం చేసే విధానాలను ప్రభుత్వం, అధికారులు మానుకోవాలి



.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్ టైల్ పార్కులో కార్మికుల అత్యవసర సమావేశం యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశంలో టెక్స్ టైల్ పార్కు,పవర్లూమ్ కార్మికులకు సంబంధించి 2023 సంవత్సరం బతుకమ్మ చీరల,బ్లౌజ్ పీస్ వస్త్రానికి కార్మికులకు రావలసిన 10!! యారన్ సబ్సిడీ,త్రిఫ్ట్ పథకం ఇతర సమస్యల పై చర్చించి సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో జూలై 21 సోమవారం రోజున ఒక రోజు కార్మికులు పనులు బందు చేసి పార్కు గేటు ముందు ధర్నా కార్యక్రమం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్కులో 2023 సంవత్సరం బతుకమ్మ చీరల బ్లౌజ్ వస్త్రానికి సంబంధించి పవర్ లూమ్ కార్మికులకు రావలసిన 10 శాతం యారన్ సబ్సిడీ డబ్బులను అందించడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.టెక్స్ టైల్ పార్కులో కార్మికులకు సబ్సిడీ తగ్గించకుండా సిరిసిల్లలో కార్మికులకు ఇచ్చిన మాదిరిగా మీటర్ కు 142 పై!! ల చెప్పిన అందించాలని గతంలో అధికారులకు అనేకసార్లు తెలియజేసినప్పటికీ పెంచకుండా కార్మికులకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని అదేవిధంగా ( త్రిఫ్ట్ ) నేతన్న పొదుపు పథకం పూర్తి అయినప్పటికీ డబ్బులు కార్మికుల ఖాతాలలో జమ చేయడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారుఈ కార్యక్రమంలో నదానందం, వేణు, శ్రీకాంత్, ఆంజనేయులు, అంబదాస్, వెంకటేష్ ,మహేష్,అశోక్,రమేష్ ,శ్రీనివాస్, కనుకయ్య,వరప్రసాద్,గంగారాం,లక్ష్మణ్,రవి,శంకర్ , ప్రభాకర్,నరహరి,సత్యనారాయణ,సంపత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తితో మహిళలకు ఆర్థిక ప్రగతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని డీఆర్డీఓ శేషాద్రితెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు . రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీ హెచ్ సీ లు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఆర్థికంగా భరోసా అందిస్తుందని అన్నారు . సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. ధాన్యం సేకరించగా రూ. 1 కోటి 6 లక్షలు కమిషన్ వచ్చిందని తెలిపారు. 46037 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు కుట్టిస్తే రూ. 48 లక్షల ఛార్జీలు చెల్లించామన్నారు . నియోజకవర్గం లోని 4250 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ. 5 కోట్ల 90 లక్షల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిందన్నారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలతో జాతీయ పతకానికి ఎంపిక అయిందని వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదుగుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికతో.....రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు దాదాపు 23 ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, పలు పెట్రోల్ బంక్ లు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో త్వరలో సోలార్ ప్లాంట్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం ధాన్యం కొనుగోలు, వ్యాపారాల నిర్వహణ, స్కూల్ యూనిఫాంలు తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళా సంఘాల సభ్యులను సన్మానించారు. పలు సంఘాలకు రుణాలు, లోన్, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూప , సబేరా బేగం, కొమిరెశెట్టి విజయ, రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, అడిషనల్ డీఆర్డీఓ సీ హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

